సమస్త ప్రక్షాళనం

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 146, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 24-06-2026 పేజీలు : 12 వెల : 2/-


## ఐఎండీ చల్లని కబురు- తెలంగాణ సహా ఆ రాష్ట్రాలకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు

- ఆ ప్రాంతాల్లో భారీ వర్షాలు
- తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బిహార్‌ను తాకిన రుతుపవనాలు
- మధ్య అరేబియా సముద్రంలో ఏర్పడిన అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల చురుగ్గా కదులుతున్న నైరుతి
- భారత వాతావరణ శాఖ వెల్లడి



2లో

## ఉద్యోగులపై వరాల జల్లు..

- భారీ పెట్టుబడులకు ఆమోదం... ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. రూ.39,355 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- రాష్ట్రంలో 34,610 మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్
- అమరావతి పనుల వేగవంతం.. మౌలిక వసతులకు టెండర్లకు ఆమోదం
- కొందరు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం.. పీఎస్‌యూల్లో రిటైర్మెంట్ వయసు 62కి పెంపు
- మచిలీపట్నం, రామయ్యపట్నం పోర్టుల పరిధుల క్రమబద్ధీకరణ, పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు



2లో

## మెట్రోపై కేంద్రమంత్రులతో

# చర్చలు ఫలప్రదం

హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, విస్తరణపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్- I వాల్యుయేషన్, ఫేజ్-I స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, మెట్రో ఫేజ్-II విస్తరణకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్రమంత్రులు, సీఎం ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్‌గా ఎస్బీఐ క్యాప్స్‌ను ఎంపిక చేశారు.



**కన్సల్టెంట్ నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ :** మెట్రో ఫేజ్-I వాల్యుయేషన్, ఫేజ్-II విస్తరణ, ఇతర అంశాలపై ఎస్బీఐ క్యాప్స్ సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఆ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ చేపట్టనుంది. కన్సల్టెంట్ అధ్యయనం సమయంలో సమన్వయానికి ప్రతినిధులుగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక అధికారి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ అధికారులు ఇద్దరు సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ వేగంగా సాగేందుకు కృషి చేస్తారు.

**మెట్రో ఫేజ్-II విస్తరణపై చర్చ :** హైదరాబాద్ మెట్రో ఫేజ్-I స్వాధీనం, ఫేజ్-2 విస్తరణపై ఉన్న ఆటంకాలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో వరుసగా రెండు రోజులు సమావేశమయ్యారు. తొలుత సోమవారం సాయంత్రం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. ఇవాళ కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, అశ్వనీ వైష్ణవ్‌లతో కలిసి ఖట్టర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి, దాదాపు అరగంట పాటు పలు అంశాలపై చర్చించారు. హైదరాబాద్ నగరంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, మెట్రో రెండో దశ గురించి చర్చించినట్లు తెలుస్తోంది. సోమవారం రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డిలు కలిసిన సమయంలో సానుకూల స్పందన వచ్చింది. అంతేకాదు స్వయంగా రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఖట్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇవాళ కలుస్తారని కూడా తెలియజేశారు.

మిగతా 2లో

- ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణకు కన్సల్టెంట్ నియామకం
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రదం
- మెట్రో ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణ కన్సల్టెంట్‌గా ఎస్‌బీఐ క్యాప్స్
- కన్సల్టెంట్ నివేదిక ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ



## హర్మ్యూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో ఆయిల్ రవాణా: ట్రంప్ ప్రకటన

- హర్మ్యూజ్ జలసంధిలో ఒక్కరోజే 19 మిలియన్ బ్యారెళ్ల ఆయిల్ రవాణా
- ఇరాన్‌తో ఒప్పందం వల్లే ఇది సాధ్యమైందని ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్
- ఈ పరిణామంతో ప్రపంచవ్యాప్తంగా తగ్గుముఖం పడుతున్న చమురు ధరలు

అమెరికా, ఇరాన్‌ల మధ్య ఇటీవల కుదిరిన ఒప్పందం ఆశించిన సత్ఫలితాలనిస్తోందని, హర్మ్యూజ్ జలసంధి ద్వారా చమురు రవాణా తిరిగి భారీగా పుంజుకుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. సోమవారం ఒక్కరోజే ఈ జలసంధి గుండా 1.9 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగిందని, ఇది ఒక సంచలనాత్మక రికార్డు అని ఆయన ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "నిన్న హర్మ్యూజ్ జలసంధి నుంచి 19 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అయింది. ఇది ఒక సరికొత్త రికార్డు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రపంచం ఇప్పుడు మరింత సురక్షితమైన ప్రదేశంగా మారింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ సానుకూల పరిణామంతో అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు తగ్గాయి.

మిగతా 2లో



2లో

## సీఎం రేవంత్ కోసం కేంద్రమంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేశా: కిషన్‌రెడ్డి

- రేవంత్‌రెడ్డి రెండుసార్లు లేఖ రాసినట్లు వెల్లడించిన కిషన్ రెడ్డి
- జూన్ 22న అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ఇవాళ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌తో సంయుక్త భేటీ జరిగినట్లు తెలిపారు
- సమావేశాలు సానుకూల వాతావరణంలో జరిగాయని వెల్లడి
- తెలంగాణ అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేస్తానన్న కేంద్ర మంత్రి

## 'సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు'

- సింధూ జలాల వివాదంపై పాక్‌కు భారత్ గట్టి కౌంటర్
- పీఓకేలో ఆందోళనల వెనక భారత్ హస్తం ఉందన్న వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత్
- పాక్ అనుసరిస్తున్న విధానాలే పీఓకేలో ఆందోళనలకు కారణమని వ్యాఖ్య
- దోపిడీ, అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారన్న రణధీర్ జైస్వాల్



2లో



2లో

## రేవంత్ ఏ స్కీమ్ తెచ్చినా.. దాని వెనుక స్కాం ఉంటుంది

- రేవంత్ కన్ను మెట్రో భూములపై పడిందన్న కేటీఆర్
- సొంత మనుషులకు భూములు కట్టబెట్టేందుకే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ
- రేవంత్, కిషన్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని ఆరోపణ

## ఆర్‌టీఐ సవరణలను రద్దు చేయాలి- లేకపోతే జూలై 5 నుంచి ఆమరణ దీక్ష : అన్నా హజారే

- 'ఆర్‌టీఐ చట్టాన్ని నీరుగారుస్తున్నారు
- ప్రాణాలు పోయినా వెనక్కి తగ్గేది లేదు'
- మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌కు అన్నా హజారే లేఖ



2లో

## హర్మూజ్ జలసంధిలో రికార్డు స్థాయిలో
# ఆయిల్ రవాణా: ట్రంప్ ప్రకటన

నిరసనలు, తప్పుడు ప్రచారాల ద్వారా అమెరికా విజయాన్ని తక్కువ చేసే ప్రయత్నాలు జరిగినప్పటికీ, భవిష్యత్తులో అత్యున్నత స్థాయి అణు తనిఖీలకు ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యకలాపాలపై పారదర్శకతకు ఇది భరోసా ఇస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ ఇరాన్ ఈ నిబంధనలకు కట్టుబడి ఉండకపోతే, తదుపరి చర్చలకు తావుండదని హెచ్చరించారు. ఇరాన్ చేసిన కొన్ని ప్రతిపాదనల ప్రాతిపదికన, ఎలాంటి దిగ్బంధనం లేకుండా హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు తాను అంగీకరించినట్లు ట్రంప్ వివరించారు.

ఒకవేళ తిరిగి దిగ్బంధనాన్ని విధిస్తే నౌకల రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోతాయని, అయితే ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అటువంటి అవసరం రాకపోవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా అమెరికా విడుదల చేసే నిధులను ఇరాన్ కేవలం ఆహారం, వైద్య సామగ్రి వంటి అత్యవసరాల కోసమే వినియోగించగలదని, వాటిని కూడా కేవలం అమెరికా నుంచే కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచ సముద్ర వాణిజ్యంలో దాదాపు 20 శాతం చమురు రవాణా సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాక్ వంటి దేశాల నుంచి హర్మూజ్ జలసంధి ద్వారానే సాగుతుంది. గత కొంతకాలంగా ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలు, దిగ్బంధనాల కారణంగా ఈ మార్గంలో చమురు సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగాయి. అయితే, తాజా ఒప్పందంలో భాగంగా అణు తనిఖీలకు ఇరాన్ సమ్మతించడంతో ప్రాంతీయ ఉద్రిక్తతలు సద్దుమణిగాయి.

# ఉద్యోగులపై వరాల జల్లు..

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడం, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, పర్యాటక రంగం అభివృద్ధి వంటి అంశాలపై క్యాబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశానంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**భారీగా పారిశ్రామిక పెట్టుబడులు**

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) సిఫారసు చేసిన పలు ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. మొత్తం రూ.39,355 కోట్ల పెట్టుబడులతో, 34,610 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించే పరిశ్రమలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ఇందులో భాగంగా ఏర్పాటు చేయనున్న కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు:**

**ప్రీమియర్ ఎనర్జీస్ (తిరుపతి):** రూ.3,936 కోట్ల పెట్టుబడితో సిలికాన్ వేఫర్, మాడ్యూల్ తయారీ యూనిట్. 540 మందికి ఉపాధి.

**కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ (అనకాపల్లి):** రూ.2,788 కోట్ల పెట్టుబడితో 1000 మెగావాట్ల డేటా సెంటర్.

**ప్రొటేరియల్ ఇండియా (అనకాపల్లి):** రూ.2,250 కోట్ల పెట్టుబడితో నియోడిమియం ఐరన్ బోరాన్ మాగ్నెట్ తయారీ పరిశ్రమ. 530 మందికి ఉపాధి.

**SFVONE ఇండియా (కాకినాడ):** రూ.1,900 కోట్ల పెట్టుబడితో వాడిన వంట నూనెల నుంచి విమాన ఇంధనం తయారు చేసే యూనిట్. 2,500 మందికి ఉపాధి.

**ఎన్ఎస్ మాగ్నటెక్ (తిరుపతి):** రూ.1,250 కోట్ల పెట్టుబడితో రేర్ ఎర్త్ పర్మనెంట్ మాగ్నెట్ తయారీ. 400 మందికి ఉపాధి.

**ఏపీ జేఎస్‌డబ్ల్యూ స్టీల్ (ప్రకాశం):** రూ.1,230 కోట్లతో స్టీల్ బెనిఫికేషన్ ప్లాంట్.(వీటితో పాటు రేర్ ఎర్త్ మెటల్స్ వెలికితీత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికంగా ఎండ్-టు-ఎండ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**అమరావతికి జవసత్వాలు**

ఐదేళ్లుగా నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు క్యాబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది.

అమరావతిలో డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ కోసం గతంలో టాబ్ బ్రీడ్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 35,000 టన్నుల సామర్థ్యంతో కొత్త వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం.

ల్యాండ్ పూలింగ్ రైతులకు కేటాయించిన ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన టెండర్లకు ఆమోదం. రైతుల ప్లాట్ల సరిహద్దుల వివాదాలను పరిష్కరించేందుకు అవసరమైన రెక్టిఫికేషన్ డీడ్‌లపై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి మినహాయింపు.

పనుల పర్యవేక్షణ కోసం ఏపీసీఆర్‌డీఏలో 95 తాత్కాలిక పోస్టుల (డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు) మంజూరు.

ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణానికి రూ.130.38 కోట్లకు టెండర్ ఆమోదం.

**ఉద్యోగులకు శుభవార్త**

ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లపై క్యాబినెట్ సానుకూలంగా స్పందించింది. 2004కు ముందు నోటిఫికేషన్ పొంది, ఆ తర్వాత నియామకం అయిన 2003 డీఎస్సీ టీచర్లు, 10/99 గ్రూప్-1 ఉద్యోగులు సహా మొత్తం 10,715 మంది సీపీఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని (OPS) వర్తింపజేయాలని నిర్ణయించింది.

షెడ్యూల్ 9, 10 పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల (పీఎస్‌యూ) ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 62 ఏళ్లు పూర్తికాని రిటైర్డ్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

**పోర్టులు, పర్యాటకం, ఇతర నిర్ణయాలు**

**పోర్టుల అభివృద్ధి:** కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాలకు అనుగుణంగా మచిలీపట్నం పోర్టు పరిధిని 64 కి.మీ. నుంచి 15 కి.మీ.కు, రామయ్యపట్నం పోర్టు పరిధిని 51 కి.మీ. నుంచి 15 కి.మీ.కు కుదిస్తూ నోటిఫికేషన్ల జారీకి ఆమోదం. రామయ్యపట్నం పోర్టును డీబీఎఫ్ఓటీ పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ఆపరేటర్ నియామకానికి ఆర్ఎఫ్‌పీ జారీకి అనుమతి.

**పర్యాటకం:** గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు 'హోమ్ స్టే', 'బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్' ఏర్పాటును సులభతరం చేస్తూ పర్యాటక పాలసీకి సవరణలు.

తిరుపతి మినహా రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో బార్లు, రిటైల్ మద్యం దుకాణాల ఏర్పాటుకు నూతన విధానానికి ఆమోదం.

**రవాణా శాఖ:** ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న టూరిస్ట్ బస్సులను రాష్ట్రంలోకి ఆకర్షించేందుకు, ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ వాహనాల త్రైమాసిక పన్నును ప్రతి సీటుకు రూ.4,000 నుంచి రూ.2,500కు తగ్గింపు.

**ఆరోగ్యశ్రీ:** నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నివారించేందుకు "బిల్ డిస్కౌంటింగ్ సిస్టమ్"కు ఆమోదం. దీనివల్ల ఆసుపత్రులు ప్రభుత్వ గ్యారెంటీతో బ్యాంకుల నుంచి తక్షణమే నిధులు పొందవచ్చు.

**పరిపాలన:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం సహా 28 జిల్లాల కలెక్టరేట్లలో పాలనను బలోపేతం చేసేందుకు అదనపు పోస్టుల క్రమబద్ధీకరణకు ఆమోదం.

**పునరుత్పాదక ఇంధనం:** కడప జిల్లాలో 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఏపీఎస్పీసీఎల్‌కు భూమి కేటాయింపు. యాగంటి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని 1000 మెగావాట్ల నుంచి 1500 మెగావాట్లకు పెంచేందుకు ఆమోదం.

ఈ మేరకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు. ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఐఎండీ చల్లని కబురు- తెలంగాణ సహా ఆ రాష్ట్రాలకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు

గత కొన్నిరోజులుగా ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని వార్త చెప్పింది. దేశంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నట్లు పేర్కొంది. తెలంగాణతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బిహార్‌లోకి ప్రవేశించాయని, వేగంగా విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

మధ్య అరేబియా సముద్రంలో ఏర్పడిన అనుకూల వాతావరణ పరిస్థితుల వల్ల రుతుపవనాలు చురుగ్గా ముందుకు సాగుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రోజుల్లో గుజరాత్, మధ్యప్రదేశ్‌తో పాటు మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, రుతుపవనాల కదలికతో ముంబయి, రాయ్‌గఢ్ ప్రాంతాలను వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. నగరంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. అలాగే, కొన్ని ప్రాంతాల్లో గంటకు 30 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, దక్షిణ మహారాష్ట్ర-గోవా తీర ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని పేర్కొంది. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే, ఆకస్మిక వరదల వల్ల రోడ్డు, రైలు, విమాన సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు ట్రాఫిక్ సలహాలను పాటించాలని, నిర్మాణాలకు దూరంగా ఉండాలని, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని సూచించింది.

మరోవైపు, బంగాల్‌లో వర్షాలు దంచికొడుతున్నాయి. మంగళవారం రాజధాని నగరాన్ని కుండపోత వర్షం ముంచెత్తింది. బలమైన గాలుల కారణంగా పలుచోట్ల స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. మరికొన్ని చోట్ల రోడ్లు జలమయమయ్యాయి. పలుచోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

**దిల్లీలో గాలితుపాను..** ఇదిలా ఉండగా, హరియాణా, దిల్లీలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ధూళి తుపాను సంభవించింది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో జనజీవనం ప్రభావితమైంది. అయితే, ధూళి తుపాను అనంతరం కొన్ని చోట్ల భారీ వర్షం కురిసింది. అంతకుముందు, దిల్లీ, ఎన్‌సీఆర్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, సోమవారం వీచిన ధూళి తుఫాను కారణంగా దిల్లీలో గాలి నాణ్యత తీవ్రంగా క్షీణించిందని, దీంతో నగర సగటు గాలి నాణ్యత సూచిక (AQI) 100 పాయింట్లకు పైగా పడిపోయిందని అధికారులు తెలిపారు. కాలుష్య స్థాయిలు పెరిగినప్పటికీ, రానున్న రోజుల్లో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**ఎల్‌నినో ఎఫెక్ట్..** ఇక, 2026లో బలమైన ఎల్ నినో ఏర్పడే అవకాశాన్ని వాతావరణ శాస్త్రవేత్తలు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ప్రకటించారు.

వాయువ్య, మధ్య, దక్షిణ ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. అయితే, నైరుతి రుతుపవనాలు దేశానికి ఎంతో ముఖ్యమని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే, తొలి వర్షాలు విత్తనాలు నాటేందుకు, జలాశయాల నిల్వ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, జలవిద్యుత్ ఉత్పత్తి, గ్రామీణ జీవనోపాధులను ప్రభావితం చేస్తాయని చెబుతున్నారు.

దేశంలో రుతుపవనాలు కేవలం ఒక వాతావరణ వ్యవస్థ మాత్రమే కాదు, అవి వ్యవసాయం, నీటి భద్రత, ఆర్థిక స్థితిస్థాపకతకు పునాదని అంటున్నారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు చురుగ్గా కదిలే నైరుతి రుతుపవనాలు, దేశ వార్షిక వర్షపాతంలో దాదాపు 80% అందిస్తాయని, అది ఖరీఫ్ పంట కాలానికి తోడ్పడతాయని భావిస్తున్నారు.

# 'సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు'

పాకిస్థాన్ జల భద్రతకు ముప్పు వాటిల్లితే భారత్‌పై యుద్ధానికి దిగుతామని పాకిస్థాన్ రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. పాకిస్థాన్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడంతో పాటు మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి ఆరోపణలు చేస్తోందని విమర్శించింది. అలాగే, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జరుగుతున్న ఆందోళనల వెనక భారత్ హస్తం ఉందన్న వ్యాఖ్యలను కూడా భారత్ తోసిపుచ్చింది. పాక్ అనుసరిస్తున్న విధానాలే పీఓకేలో ఆందోళనలకు కారణమని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.

దశాబ్దాలుగా అక్కడి ప్రజలను ఆర్థికంగా పాకిస్థాన్ దోపిడీ చేయడంతో పాటు, పరిపాలనాపరమైన అణచివేతకు పాల్పడటం వల్లే ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని జైస్వాల్ పేర్కొన్నారు. నిరసనలను అణచివేసేందుకు నిరాయుధులైన పౌరులపై ఆయుధాలను ప్రయోగించడం, తీవ్రమైన పోలీసు దౌర్జన్యాలకు పాల్పడటం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాక్ రక్షణ మంత్రి ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని, అంతర్గత వైఫల్యాల నుంచి దృష్టి మరల్చే ప్రయత్నమేనని రణధీర్ జైస్వాల్ కొట్టిపారేశారు.

మరోవైపు, పాకిస్థాన్ ప్రభుత్వం అక్కడి ప్రజలపై అమానుష చర్యలకు పాల్పడుతోందని విదేశాంగ శాఖ ఆరోపించింది. నిత్యావసర వస్తువులు, ఔషధాల సరఫరాను అడ్డుకోవడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేయడం వంటి చర్యలను తీవ్రంగా విమర్శించింది. అయితే, ఈ చర్యల కారణంగా ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని జైస్వాల్ ఆరోపించారు.

**భారత్‌పై పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు**

గత శనివారం పాకిస్థాన్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జాతీయ భద్రతకు ముప్పు ఏర్పడిందని భావిస్తే, భారత్‌తో యుద్ధానికి వెనుకాడబోమని వ్యాఖ్యానించారు.

భారత్ తమ నీటి వనరులను అడ్డుకునే చర్యలను వేగవంతం చేస్తోందని నిర్ధారణ అయితే సైనిక చర్యలను కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. చెనాబ్ నదిపై నీటి ప్రవాహాన్ని భారత్ నియంత్రిస్తోందని, అలాగే, నదీ ప్రవాహాలకు సంబంధించి ఎలాంటి సమాచారం పంచుకోవడం లేదని ఆరోపించారు.

**సరసమైన ధరలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడటమే మా పని!**

ఇదిలా ఉండగా, పశ్చిమాసియా పరిస్థితుల గురించి కూడా రణధీర్ జైస్వాల్ మాట్లాడారు. "ఆంక్షలు, ఇతర ఇటీవలి పరిణామాల విషయానికి వస్తే, మేం పశ్చిమ ఆసియాకు సంబంధించిన అన్ని పరిణామాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. ఇంధన వనరుల విషయానికొస్తే, మా విధానం జాతీయ ప్రయోజనాలకే నిర్దేశించింది. 140 కోట్ల మంది ప్రజలకు సరసమైన ధరలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడటమే మా బాధ్యత. ఇటీవల, అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిన తర్వాత హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. ఇటీవలి కాలంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)తో కూడా సంబంధాలు బలపడ్డాయి. ఇందులో రక్షణ భాగస్వామ్యం కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవలి కాలంలో రక్షణ భాగస్వామ్యం మరింత బలోపేతం అయ్యింది" అని రణధీర్ పేర్కొన్నారు.

**ఖతార్ గ్యాస్ ప్లాంట్ ఘటనపై విచారం వ్యక్తం చేసిన రణధీర్**

ఇక, ఖతార్‌లోని రస్ లఫాన్ పారిశ్రామిక నగరంలోని గ్యాస్‌క్షేత్రంలో జరిగిన పేలుడు ఘటనలో 12 మంది భారతీయులు మృతి చెందడంపై రణధీర్ జైస్వాల్ సంతాపం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు మిగతా దేశాలకు చెందినవారు కూడా చనిపోవడం విచారకరమన్నారు. అయితే, చనిపోయిన భారతీయులను గుర్తించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, అలాగే, వారి మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడానికి స్థానిక అధికారులతో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలతోనూ సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అయితే, గాయపడ్డవారిలో ఎంతమంది భారతీయులు ఉన్నారనేది ఇంకా స్పష్టంగా తెలియదని ఆయన చెప్పారు.

# రేవంత్ ఏ స్కీమ్ తెచ్చినా.. దాని వెనుక స్కాం ఉంటుంది: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి ఒక్కటే ఎజెండా ఉందని, అది మెట్రో భూముల స్కామ్ అని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, "రేవంత్ రెడ్డి కన్నంతా మెట్రో భూముల మీదే పడింది. ఏ స్కీమ్ తెచ్చినా దాని వెనుక ఒక స్కామ్ పక్కా ఉంటుంది" అని ఆరోపించారు.

మెట్రో సమీపంలో 280 ఎకరాల విలువైన భూములు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.30 వేల కోట్లు అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఈ భూములను తన అన్నదమ్ములు, బావమరుదులు, అల్లుళ్లకు కట్టబెట్టడానికే మెట్రోను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. దీని కోసం ప్రజలపై రూ.14 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు."కేసీఆర్ ప్రభుత్వం 72 కిలోమీటర్ల మెట్రోను బ్రహ్మాండంగా నిర్మించింది. ఎయిర్‌పోర్ట్ మెట్రో టెండర్లు కూడా పూర్తి చేసి, 2023 జూన్-జులైలోనే పనులు ప్రారంభించాల్సి ఉండగా, రేవంత్ రెడ్డి వచ్చి ఎయిర్‌పోర్ట్ మెట్రోను రద్దు చేశారు. ఇది తుగ్లక్ నిర్ణయం" అని కేటీఆర్ మండిపడ్డారు.

ఎయిర్‌పోర్ట్ మెట్రో కొనసాగి ఉంటే ఈ పాటికి పూర్తి అయి ఉండేదని చెప్పారు. భూసేకరణ సమస్య కూడా లేకుండా, ఔటర్ రింగ్ రోడ్డును అనుసంధానం చేసి ట్రాఫిక్ సమస్యలు తగ్గించాలని ఆలోచన చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రస్తుతం కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొత్త డ్రామా మొదలుపెట్టారని, మళ్లీ మెట్రో పనులు ప్రారంభించాలంటే 2028లో కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చేయాల్సి ఉంటుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## మెట్రోపై కేంద్రమంత్రులతో
# చర్చలు ఫలప్రదం

**రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులపై చర్చ :** ఇవాళ్టి ఖట్టర్ సమావేశంలో రైల్వే మంత్రి కూడా పాల్గొనడం శుభపరిణామంగా చెప్పొచ్చు. దిల్లీలో చోటు చేసుకున్న ఈ పరిణామాలను చూస్తుంటే రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి వివిధ శాఖల కేంద్రమంత్రులను కలవడంతో సానుకూల స్పందన వస్తున్నట్లు తెలుస్తోంది. శనివారం ముంబయి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, అక్కడి నుంచి ఆదివారం దిల్లీ వెళ్లారు. నిన్న, ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి దిల్లీలో మకాం వేసి కేంద్రమంత్రులతో వరుసగా సమావేశమవుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర సహకారం కోరుతున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసిన సీఎం ప్రధానంగా మెట్రో విస్తరణ, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణ సదుపాయం, హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థ విస్తరణ, ఇతర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

**రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తాను :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయమని కోరుతూ తనకు రెండుసార్లు లేఖ రాశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా తెలిపారు. గత రెండు రోజులుగా తాను దిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేశానన్నారు. సోమవారం అశ్వినీ వైష్ణవ్‌తో జరిగిన సమావేశం, కేంద్ర మంత్రి ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌లతో జరిగిన సంయుక్త సమావేశం అనుకూల వాతావరణంలో జరిగాయని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ ప్రతినిధిగా, తాను ఎల్లప్పుడూ తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ం

# సీఎం రేవంత్ కోసం కేంద్రమంత్రులతో సమావేశాలు ఏర్పాటు చేశా: కిషన్‌రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. గత రెండు రోజులుగా ఢిల్లీలో రేవంత్‌రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేలా తాను సమన్వయం చేసినట్లు వెల్లడించారు. జూన్ 22న అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం జరిగిందని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇవాళ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌తో కలిసి మరో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమావేశాలు సానుకూల వాతావరణంలో జరిగాయని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తనకు రెండుసార్లు లేఖ రాసి కేంద్ర మంత్రులతో భేటీకి అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణ ప్రతినిధిగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ కృషి చేస్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణకు సంబంధించిన అభివృద్ధి అంశాల్లో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

# ఆర్‌టీఐ సవరణలను రద్దు చేయాలి- లేకపోతే జూలై 5 నుంచి ఆమరణ దీక్ష : అన్నా హజారే

సమాచార హక్కు చట్టానికి (ఆర్‌టీఐ) మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టవిరుద్ధమైన సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే కోరారు. ఒకవేళ వాటిని ఉపసంహరించుకోకపోతే జూలై 5 నుంచి తాను ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు సోమవారం లేఖ రాసిన హజారే, అందులో మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన సవరణలు ఆర్‌టీఐ చట్టాన్ని నీరుగారుస్తాయని ఆరోపించారు. ప్రజలను సమాచారానికి దూరం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జూన్ 12 చేసిన సవరణలు 2005లో తెచ్చిన ఆర్‌టీఐ చట్టం ఆశయాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు.

**RTI అనేది ఆదాయాన్ని ఆర్జించే చట్టం కాదు'**

అలాగే రుసుముల పెంపుపై హజారే అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఎటువంటి సమంజసమైన వివరణ లేదా ఆర్థిక విశ్లేషణ అందించలేదని చెప్పారు. "ㅋ× అనేది ఆదాయాన్ని ఆర్జించే చట్టం కాదు. 20 ఏళ్ల తర్వాత రుసుములు పెంచినట్లయితే, సమాచారాన్ని నిరాకరించే అధికారులపై విధించే జరిమానాలను కూడా పెంచాలి." అని ఆయన లేఖలో పేర్కొన్నారు.

ఆర్‌టీఐ దరఖాస్తుదారులకు గుర్తింపు పత్రం తప్పనిసరి చేయడాన్ని అన్నా హజారే వ్యతిరేకించారు. చట్టంలోని సెక్షన్ 6(2) ప్రకారం దరఖాస్తుదారులు తమ వ్యక్తిగత వివరాలను లేదా సమాచారం కోరడానికి గల కారణాలను వెల్లడించాల్సిన అవసరం లేదని తెలిపారు. అటువంటి నిబంధన అవినీతిని బయటపెట్టేవారికి, కార్యకర్తలకు ప్రమాదం కలిగిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**'ప్రజల సంప్రదింపులు లేకుండానే ఈ సవరణలు'**

"ఒక అంశం - ఒక దరఖాస్తు" నిబంధనను కూడా అన్నా హజారే విమర్శించారు. ఇది అనవసరమైనదని, భారం కలిగించేలా ఉందని పేర్కొన్నారు. పునరావృత దరఖాస్తులను వెంటనే మూసివేసే నిబంధన వల్ల పూర్తి లేదా తాజా సమాచారాన్ని పొందడం అసాధ్యమవుతుందని అన్నారు. సమాచారం కోరడానికి గల కారణాన్ని దరఖాస్తుదారులను అడగడం, దరఖాస్తుదారు గైర్హాజరైతే అప్పీళ్లను కొట్టివేయడం, దరఖాస్తుదారు మరణిస్తే కేసులను ఆటోమేటిక్‌గా మూసివేయడం, సమాచార కమిషన్ ముందు విచారణ సమయంలో న్యాయ సహాయం పొందకుండా నిరోధించడం వంటివి అన్నా హజారే లేవనెత్తిన ఇతర అభ్యంతరాల్లో ఉన్నాయి. వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి బదులుగా, ఈ నిబంధనలు భారాన్ని పౌరులపైనే మోపుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ సంస్థలు స్వచ్ఛందంగా సమాచారాన్ని వెల్లడించాలని నిర్దేశించే ㅋ× చట్టంలోని సెక్షన్ 4 అమలు సరిగా లేకపోవడం వల్లే ప్రజలు తప్పనిసరిగా దరఖాస్తులు దాఖలు చేయాల్సి వస్తోందన్నారు. ప్రజల సంప్రదింపులు లేకుండానే ఈ సవరణలు తీసుకువచ్చారని విమర్శించారు. 1998 నుంచి మహారాష్ట్రలో RTI కోసం అనేక ఉద్యమాలకు అన్నా హజారే నాయకత్వం వహించారు. అలాగే ముంబయి, అహల్యానగర్ జిల్లాలోని రలేగాన్ సిద్ధి, పుణేలోని అలందిలో నిరాహార దీక్షలు చేపట్టారు. "జూన్ 12 నాటి సవరణలను వెంటనే ఉపసంహరించుకోకపోతే, నా ప్రాణాలు పోయినా సరే, జూలై 5న రలేగాన్ సిద్ధిలోని యాదవ్ బాబా ఆలయంలో నిరాహార దీక్షను ప్రారంభిస్తాను." అని ఆ లేఖలో పేర్కొన్నారు. దరఖాస్తుదారులపై కొత్త ఆంక్షలు విధించడానికి బదులుగా, ఆ నిబంధనలను ఉపసంహరించుకుని, సమాచార స్వచ్ఛంద వెల్లడి విధానాన్ని బలోపేతం చేయాలని కోరారు.

# కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కోసం మరో స్థలం: రామ్మోహన్ నాయుడితో తుమ్మల, ఉత్తమ్ భేటీ



తెలంగాణలో విమానయాన కనెక్టివిటీని పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని ప్రత్యేకంగా కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'కొత్తగూడెం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్' నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని వారు కేంద్రమంత్రికి అధికారికంగా విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం వద్ద గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం గతంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై సివిల్ ఏవియేషన్ శాఖ ఇప్పటికే ఒక 'ఫీజిబులిటీ సర్వే' నిర్వహించింది. త్వరితగతిన సర్వే చేయించినందుకు రామ్మోహన్ నాయుడికి ఈ సందర్భంగా తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఆ టెక్నికల్ సర్వేలో మొదట అనుకున్న స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనువుగా లేదని తేలడంతో.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున మరో ప్రత్యామ్నాయ స్థలాన్ని ప్రతిపాదించినట్లు తుమ్మల చెప్పారు. కొత్తగా ప్రతిపాదించిన స్థలంలో త్వరగా టెక్నికల్ అండ్ సేఫ్టీ ఫీజిబులిటీ సర్వే నిర్వహించాలని, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ త్వరగా పట్టాలెక్కేలా కేంద్రం చొరవ చూపాలని మంత్రులు కోరారు. దీనిపై కేంద్రమంత్రి కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఎందుకు అవసరమనే దానికి మంత్రులు బలమైన కారణాన్ని కేంద్రానికి వివరించారు. ఇక్కడ ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం, 'దక్షిణ అయోధ్య'గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి దేశ, విదేశాల నుంచి ప్రతిరోజూ భక్తులు వస్తుంటారని గుర్తుచేశారు. ఎయిర్‌పోర్ట్ వస్తే ఇటు భక్తులకు కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇండస్ట్రియల్‌గా కూడా ఈ ఏరియా బాగా డెవలప్ అవుతుందని స్పష్టం చేశారు.

# విద్యార్థుల తల్లి తండ్రుల రక్తం తాగుతున్నప్రైవేట్ స్కూళ్లలో ఫీజు పుస్తకాల దోపిడిని ఆపాలని సంగారెడ్డి జిల్లా డిఇఓ కార్యాలయం లో సూపర్డెంట్ కు వినతి

**--బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా**



సమస్త ప్రక్షాళనం- సంగారెడ్డి సంగారెడ్డి జిల్లాలో ప్రవేట్ స్కూల్లు ఇష్టరాజ్యాంగ ఫీజు పుస్తకాల దోపిడిపై , కఠిన చర్యలు తీసుకొవాలని సంగారెడ్డి జిల్లా డీఈవో కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు .సాయిబాషా మాట్లాడుతూ ఫీజు పుస్తకాల దోపిడి చేస్తున్న ప్రైవేట్ స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే శానిటైజేషన్, బిల్డింగ్ సేఫ్టీ, టెట్ అర్హత,ఫైర్ సేఫ్టీ, బస్సుల ఫిట్నెస్, అధిక ఫీజులు, టీసీ విషయంలో వేధింపులు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి స్కూలు సీజ్ చేసి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి .

1 ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు అమ్మడం పూర్తిగా నిషేధించాలి. ఎక్కడైనా పుస్తకాలు అమ్ముతున్నట్లు తెలిస్తే, ఆ స్కూళ్లను తక్షణమే సీజ్ చేయాలి.

2 అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల రక్తం తాగుతున్న ప్రైవేట్ స్కూళ్లను గుర్తించి, వాటిని సీజ్ చేయాలి.

3,సరైన గుర్తింపు అనుమతులు లేని ప్రైవేట్ స్కూళ్లను మూసివేయాలి.

శానిటైజర్ మరియు బిల్డింగ్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేని స్కూళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

4 ,టెట్ అర్హత లేని ఉపాధ్యాయులను తొలగించాలి.
ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని స్కూళ్లపై యాక్షన్ తీసుకోవాలి.

5 ,ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి. యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి
ప్రైవేట్ స్కూల్ నుండి గవర్నమెంట్ స్కూల్ కి వస్తున్న విద్యార్థులను టీసీ విషయంలో వేధిస్తున్న స్కూళ్లను గుర్తించి, యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.

బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లైన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు 2005 ఫీజు నియంత్రం చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని,, విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో పాల్గొన్నవారు,బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాషా బీసీ విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,వంశీ పటేల్,సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొడకంచి అభినవ్,మహేష్ యాదవ్, శ్రీహన్,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు.. ఫ్యూచర్ ముద్దు

**-సూర్యాపేట జయ కాలేజీ విద్యార్థులకు సీఐ వెంకటయ్య అవగాహన సదస్సు**




సమస్త ప్రక్షాళనం- సూర్యాపేట
అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26 సందర్భంగా సూర్యాపేటలో డ్రగ్స్ నిర్మూలనపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు 60 ఫీట్ల రోడ్డులోని జయ జూనియర్ కళాశాలలో పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

కార్యక్రమానికి హాజరైన పట్టణ సీఐ వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "విద్యార్థి దశ నుంచే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. జీవితాలను నాశనం చేసే వ్యసనాల బారిన పడొద్దు. చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి" అని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను, విక్రయం, రవాణా చేస్తే ఎదురయ్యే కఠిన శిక్షలను ఆయన వివరించారు. మండల పరిధిలో వారం రోజులపాటు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, 112కు లేదా తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1908కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'యాంటీ డ్రగ్స్ సోల్జర్' సెల్ఫీ స్టిక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "మేము సైతం మాదకద్రవ్యాల నిర్మూలన సైనికులుగా ఉంటాం" అని విద్యార్థులు సెల్ఫీ స్టిక్ వద్ద ఫోటోలు దిగి, పేర్లు నమోదు చేసుకున్నారు. మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి



**--జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

సమస్త ప్రక్షాళన అదిలాబాద్అదిలాబాద్ జిల్లాలో ఓటర్ల జాబితా రూపకల్పన, సవరణల ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, ఎలక్షన్ మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీఎల్ఓలు, ఎన్నికల విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా బీఎల్ఓల మ్యాపింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు.
ప్రతి ఓటరుకు సంబంధించిన భౌగోళిక వివరాలు, పోలింగ్ కేంద్రాల దూరం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మ్యాపింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారీగా బూత్ లెవెల్ అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, ఇళ్లు మారిన వారి వివరాలను గుర్తించి చట్ట నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించాలని, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎలక్షన్ మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, నిర్దేశిత గడువులోగా అన్ని పనులు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నలంద ప్రియ, తహసీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, బూత్ లెవెల్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన హత్నూర బిజెపి నాయకులు



సమస్త ప్రక్షాళనం/హత్నూర: సంగాడి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని దౌల్తాబాద్ లో "ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా" అనే లక్ష్యంతో కాశ్మీర్ కోసం ప్రాణాలర్పించిన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రాతఃస్మరణీయులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు
మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా.. భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా.. భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి.. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి.. పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్యచైతన్యశీలి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివాస్ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి కట్టించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తోట రాజు, మండల ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల శ్రీశైలం, రెడ్డి ఖానాపూర్ ఉప సర్పంచ్ మహేష్, మంగాపూర్ సర్పంచ్ కుమార్, ఇంద్రశేఖర్ రెడ్డి, రాజేష్, శేఖర్, శ్రీశైలం, రాకేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు గణేష్, మల్లేష్, సుధాకర్,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నూతన సీఐ రంగాకృష్ణను ఘనంగా సన్మానించిన నర్సాపూర్ బీజేపీ నాయకులు

**మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్ర గొల్లమురళి**

**మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్**



నర్సాపూర్, జూన్ 23,( సమస్త పక్షాళనం న్యూస్): మెదక్ జిల్లా నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రంగాకృష్ణను నర్సాపూర్ బీజేపీ రథసారథులు నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రగుళ్ల మురళి, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చెష్ యాదవ్, మాజీ సర్పంచ్ రమణ రావు,కౌన్సిలర్ శ్రీకాంత్, లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారం,నేరాల నియంత్రణలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. నర్సాపూర్ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖతో కలిసి సహకరిస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా సీఐ రంగాకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని,ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఘన నివాళులు..



మెదక్ జిల్లా నర్సాపూర్ జూన్ 23 ( సమస్త పక్షాళనం న్యూస్):నర్సాపూర్ పట్టణంలోని బీజేపీ ఆఫీస్ లో "ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా" అనే లక్ష్యంతో కాశ్మీర్ కోసం ప్రాణాలర్పించిన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, ప్రాతఃస్మరణీయులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నర్సాపూర్ బిజెపి నాయకులు..ఈ కార్యక్రమంలో బిజెపి నర్సాపూర్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు జిల్లా ఒబీసీ మోర్చా గుండం శంకర్ పట్టణ అధ్యక్షులు వీరుడు చంద్రయ్య ప్రధాన కార్యదర్శిలు సంఘసాని రాజు బోర్వెల్ రాంరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు మన్నె దిగంబర్ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు బుచ్చేష్ యాదవ్, పాపగారి రమేష్ గౌడ్, సంగసాని సురేష్ మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా.. భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా.. భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి.. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి.. పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్యచైతన్యశీలి డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా ఆ మహనీయునికి వినమ్ర ఘటిస్తున్నామన్నారు

# హత్నూర పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐజి చౌహాన్.







సమస్త ప్రక్షాళనం/హత్నూర : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని పోలీస్ స్టేషన్ ను మంగళవారం డీఐజీ ఎల్ హెచ్ చౌహాన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో స్నేహంగా మాట్లాడాలని చెప్పారు.విధి నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులు నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, మిస్సింగ్ కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసుల ఛేదనను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పగలు రాత్రి బీట్ విధుల్లో భాగంగా అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను పాపిలాన్ డివైస్ ద్వారా తనిఖీ చేసి పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు. జిల్లా కేంద్రం పారిశ్రామికకు కేంద్రంగా ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఉపాధి కోసం ఇక్కడికి వస్తారని, తద్వారా ఆర్థిక నేరాలు ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అధిక నేరాలు నమోదు అవుతున్న ప్రాంతాలను త్రయం క్రైమ్ ఏరియాలో గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో నేరాల నియంత్రణ నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ లను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్లో నిర్వహణ రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని అభినందించారు. వారి వెంట జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎస్పీ సత్తయ్య గౌడ్, పటాన్చెరువు డిఎస్పి ప్రభాకర్, జిన్నారం సీఐ ఎస్ఐలు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల రద్దుపై భారీ నిరసన - మానవహారం నిర్వహించిన డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న.






సమస్త ప్రక్షాళనం -భద్రాద్రి, కొత్తగూడెం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతు,ప్రశ్నాపత్రాల లీకేజీ, పరీక్షల రద్దు ఘటనలకు నిరసనగా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన సభ, మానవహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.కొత్తగూడెం విద్యానగర్ కలనీ నుంచి సూపర్ బజార్ వరకు కార్యకర్తలు, కలిసి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం సూపర్ బజార్ సెంటర్లో మానవహారం ఏర్పడి నిరసన తెలియజేశారు. "పేపర్ లీక్ దొంగలను అరెస్ట్ చేయాలి", "విద్యార్థుల కలలు కూల్చొద్దు","బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి" అంటూ నినాదాలు చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే భారతరఫ్ చేయాలని కోరారు. సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన హామీని తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న మోదీ, విద్యార్థులకు వెంటనే క్షమాపణ చెబుతూ, వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. "ప్రతి ఏటా ప్రశ్నాపత్రాలు లీకవడం, లక్షల మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివినా పరీక్షలు రద్దవడం దారుణం. ఇది విద్యా వ్యవస్థను నాశనం చేసే కుట్ర. బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. లీకేజీ వెనుక ఉన్న మాఫియాను కఠినంగా శిక్షించాలి."“పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి. వాళ్ల కష్టానికి తగ్గ ఫలితం ఇవ్వాలి. రద్దైన పరీక్షలు వెంటనే నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సీసీటీవీ, స్ట్రాంగ్ రూమ్ భద్రత, కఠిన చట్టాలు అమలు చేయాలి” అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రతి విద్యార్థికి అండగా మేమున్నాం అని భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు తోట దేవి డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత కుమారి, ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వై శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, హనుమంతు,జానీ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం ప్రసాద్ బాబు, పైడా రాజేంద్రప్రసాద్,కోఠిమూరు శ్రీనివాస్ లోశెట్టి నాగార్జున, జిల్లా కార్యదర్శులు నూకల రంగారావు, ఆన్తోటి పౌల్, కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి పాల్వంచ మండలాల అధ్యక్షులు పరమేష్ యాదవ్, భవన సుందర్ రెడ్డి, అజయ్ కుమార్, సునీల్, దేవరగట్ల ప్రసాద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సత్తిరెడ్డి, చింతలపూడి రాజశేఖర్, నాగేశ్వరరావు, కార్పొరేటర్లు సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్-అమెరికా-మధ్య ఆసియా సహకారానికి కొత్త దారులు.. ట్రంప్ బ్రాండెడ్ ప్రాజెక్టులపై చర్చలు




హైదరాబాద్లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డా నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, భారత్లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ను కలిశారు. ఈ సమావేశంలో కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, కిర్గిజిస్తాన్ దేశాల్లో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, విలాసవంతమైన గోల్ఫ్ కమ్యూనిటీలు, బ్రాండెడ్ రెసిడెన్సీలు, అంతర్జాతీయ స్థాయి అభివృద్ధి ప్రాజెక్టుల అవకాశాలపై చర్చించారు. మధ్య ఆసియాలో ప్రపంచ స్థాయి ప్రాజెక్టుల అభివృద్ధికి వ్యూహాత్మక సహకారంపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కజకిస్తాన్ గౌరవ కాన్సుల్గా వ్యవహరిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, పీఠాధ్యాత్మికవేత్త ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్, మేనేజింగ్ డైరెక్టర్ డా. నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా భారత్లోని అమెరికా రాయబారి, దక్షిణ, మధ్య ఆసియా ప్రత్యేక ప్రతినిధి సెర్జియో గోర్ను హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధ్య ఆసియా దేశాలైన కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, కిర్గిజిస్తాన్లలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ట్రంప్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ క్లబ్, ట్రంప్ టవర్, జాకబ్ అండ్ కో వంటి ప్రముఖ బ్రాండ్ల భాగస్వామ్యంతో విలాసవంతమైన గోల్ఫ్ కమ్యూనిటీలు, బ్రాండెడ్ రెసిడెన్సీలు, మిశ్రమ వినియోగ జీవనశైలి ప్రాజెక్టుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. భారత్తో అత్యున్నత ప్రమాణాలతో కూడిన నివాస ప్రాజెక్టుల అభివృద్ధిలో పీఠాధ్యాత్మికవేత్తకు ఉన్న అనుభవాన్ని ప్రస్తావించిన డా. నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే, పర్యాటక రంగానికి ఊతమిచ్చే, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడే ప్రపంచ స్థాయి ప్రాజెక్టులను మధ్య ఆసియాలో అభివృద్ధి చేయాలనే తన దూరదృష్టిని వివరించారు. ప్రతిపాదిత ప్రాజెక్టులు, పెట్టుబడి అవకాశాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలపై మరింత చర్చించేందుకు త్వరలో న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి సెర్జియో గోర్తో మరోసారి సమావేశం కానున్నట్లు డా ఖాన్ తెలిపారు. ఈ భేటీ భారత్, అమెరికా, మధ్య ఆసియా దేశాల మధ్య పెట్టుబడులు, వాణిజ్య సహకారం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కొత్త అవకాశాలకు మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రూ. 50 లక్షల నకిలీ బెదిరింపులు, వసూళ్ల కేసులో అబిడ్స్ రోడ్ పిఎస్ రౌడీ షీటర్ అరెస్ట్



సమస్త ప్రక్షాళనం - హైదరాబాద్ హైదరాబాద్‌లోని దబీర్‌పురా పోలీస్ స్టేషన్ పరిధిలో బిల్డర్లను భయభ్రాంతులకు గురిచేసి, పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేస్తున్న ఒక ప్రమాదకరమైన రౌడీ షీటర్‌ను దబీర్‌పురా పోలీసులు 22.06.2026 రోజున మధ్యాహ్నం 14:00 గంటలకు విజయవంతంగా అరెస్ట్ చేశారు.

హైదరాబాద్ సిటీ పోలీస్, చార్మినార్ జోన్ దబీర్‌పురా పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్: 103/2026, సెక్షన్లు: 329(4), 308(6), 351(2), 352 బీఎన్ఎస్ లో నిందితుడి వివరాలు: పేరు: హబీబ్ అలీ బాగ్దాదీ (వయస్సు 57 సంవత్సరాలు), తండ్రి: హబీబ్ మహమ్మద్ బాగ్దాదీ,వృత్తి: వ్యాపారం,చిరునామా: ఇంటి నంబర్: 3-5-784/2/a, ఖురాన్ హౌస్ పక్కన, కింగ్ కోఠి, హైదరాబాద్.,నేర చరిత్ర: నిందితుడు అబిడ్స్ రోడ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన రౌడీ షీటర్.

కేసు పూర్తి వివరాలు:

అజాంపురాకు చెందిన ప్రముఖ బిల్డర్ సయ్యద్ యూసుఫ్ షరీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. బాధితుడు ప్రస్తుతం మలక్‌పేట పరిధిలోని కాలాడేరా (ఇంటి నంబర్: 16-8-238) లో ఒక నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు.

రూ. 50 లక్షల డిమాండ్: గత కొన్ని నెలలుగా నిందితుడు హబీబ్ అలీ బాగ్దాదీ, బాధితుడిని నిరంతరం వేధిస్తూ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) ఇవ్వాలని, లేకపోతే తీవ్రమైన క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపుతానని బెదిరిస్తూ వస్తున్నాడు.

కత్తితో బెదిరింపులు: సుమారు రెండు నెలల క్రితం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో, నిందితుడు నిర్మాణ స్థలంలోకి అక్రమంగా చొరబడి, అక్కడ పనిచేస్తున్న ప్లంబర్‌ను బిల్డర్ ఎక్కడ అని ప్రశ్నించాడు. బాధితుడిని అసభ్య పదజాలంతో దూషించాడు. ప్లంబర్ దీనిని నిలదీయగా, నిందితుడు తన నడుముకున్న కత్తిని తీసి చూపిస్తూ, తన డిమాండ్లు నెరవేర్చకపోతే బిల్డర్‌ను అక్రమ కేసులు పెట్టి జీవితాన్ని నాశనం చేస్తానని భయపెట్టాడు. దీంతో భయాందోళనకు గురైన ప్లంబర్ మౌనంగా ఉండిపోయాడు.

మరోసారి దాడి: అదేవిధంగా, గత 09.06.2026 తేదీన నిందితుడు మళ్లీ నిర్మాణ స్థలానికి వచ్చి, అక్కడి వాచ్‌మెన్ను మరియు ఫిర్యాదుదారుడిని డబ్బుల కోసం తీవ్రంగా బెదిరించాడు.

నిందితుడి నేర విధానం

నిందితుడు గతంలో సౌదీ అరేబియాలో ఉండేవాడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, నూతనంగా నిర్మించే భవనాల యజమానులను మరియు బిల్డర్లను లక్ష్యంగా చేసుకుని వసూళ్లకు పాల్పడటం ప్రారంభించాడు. అతను కొత్త భవనాల వద్దకు వెళ్లి, అక్కడ ఉన్న లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తాడు. వాటిని ఫోటోలు తీసి, ఫేస్‌బుక్ (ఖీచిషతీఎశీశీ) సోషల్ మీడియాలో +ఎంజ, ఆదాయపు పన్ను శాఖ (×అఎఏవ ఖుఞ), గౌరవనీయులైన ముఖ్యమంత్రి కార్యాలయం (జీఎ), మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐఞ) కార్యాలయాల అధికారిక ఖాతాలను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేస్తాడు. ఆ తర్వాత సదరు బిల్డర్లను బ్లాక్‌మెయిల్ చేసి పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తాడు. వారు డబ్బులు ఇవ్వడానికి నిరాకరిస్తే, ఆయా ప్రభుత్వ శాఖలలో భవనాల కూల్చివేతకు (జవఎశీశ్రీఱ్‌ఱశీ) ఫిర్యాదులు చేస్తాడు.

నిందితుడిపై ఉన్న పాత కేసులు

నిందితుడు హబీబ్ అలీ బాగ్దాదీ గతంలో క్రింది 8 తీవ్రమైన కేసులలో నిందితుడిగా ఉన్నాడు:

1. నారాయణగూడ పిఎస్: జీ. డీ. 109/2017 ళ/ఎ 384, 448, 452, 500 ఓ 506 IPC r/w 34 IPC, 156(3) Cr.P.C.
2. నారాయణగూడ పిఎస్: జీ. డీ. 179/2017 ళ/ఎ 499, 506 ణ్రజ ఖఅ 156(3) జీళ్రూ.జ.
3. నారాయణగూడ పిఎస్: Cr. No. 249/2018 U/s 420, 406, 447, 120(a), 120(b), 506 r/w 34 IPC & Sec-83 of Stamps & Registration Act r/w 156 (3) Cr.PC.
4. నారాయణగూడ పిఎస్: Cr. No. 250/2018 U/s 420, 406, 447, 120(a), 120(b), 506 r/w 34 IPC & Sec-83 of Stamps & Registration Act r/w 156 (3) Cr.PC.
5. నారాయణగూడ పిఎస్: Cr. No. 251/2018 U/s 420, 406, 447, 120(a), 120(b), 506 r/w 34 IPC & Sec-83 of Stamps & Registration Act r/w 156 (3) Cr.PC.
6. నారాయణగూడ పిఎస్: Cr. No. 237/2020 U/s 506 IPC.
7. నారాయణగూడ పిఎస్: Cr. No. 330/2020 U/s 506 IPC.
8. అబిడ్స్ రోడ్ పిఎస్: Cr. No. 317/2023 U/s 448, 384, 323, 504 and 509 IPC.పోలీస్ దర్యాప్తు బృందం:ఈ కేసును దబీర్‌పురా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. నవీన్ మరియు వారి బృందం, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. ఉపాశంకర్ గారి మార్గదర్శకత్వంలో విజయవంతంగా దర్యాప్తు చేస్తున్నారు.ఈ మొత్తం ప్రక్రియ మలక్‌పేట డివిజన్ ఏసిపి శ్రీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి, చార్మినార్ జోన్ అడిషనల్ డిసిపి (గాం.ఎం.శ్రీ. ఐఞ) శ్రీ కె. మహమ్మద్ మజీద్ గారి పర్యవేక్షణలో జరిగింది. కేసు తదుపరి దర్యాప్తు పురోగతిలో ఉంది.

## శివంపేటలో 15 ఏళ్ల బాలిక బాల్య వివాహాన్ని అడ్డుకొనుటకు ఉత్తర్వులను జారీచేసిన నర్సాపూర్ కోర్టు

### బాల్య వివాహాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు



మెదక్, నర్సాపూర్ జూన్ 23, ( సమస్త ప్రక్షాళన న్యూస్):మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకా శివంపేట మండలంలో 15 సంవత్సరాల మైనర్ బాలికకు జరగబోతున్న బాల్య వివాహాన్ని నిలిపివేస్తూ నర్సాపూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నిషేధాజ్ఞ ఉత్తర్వులను (ఇంజక్షన్ ఆర్డర్) జారీ చేసింది. బాల్య వివాహ నిషేధ చట్టం--2006 ప్రకారం శిశు సంక్షేమ శాఖ ద్వారా కోర్టులు నమోదైన ఫిర్యాదును పరిశీలించి ఈ ఉత్తర్వులు 23-06-2026న జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు జారీ చేసింది.మెదక్ జిల్లా బాలల సంక్షేమ న్యాయ సలహాదారు ఎం. బాలకర్ణించు తెలిపిన వివరాల ప్రకారం, బాల్య వివాహాల నిషేధ అధికారి దాఖలు చేసిన పిటిషన్‌ను పరిశీలించిన కోర్టు, 15 ఏళ్ల మైనర్ బాలికకు వివాహం జరిగే అవకాశం ఉందని గుర్తించి ఈ ఆదేశాలు జారీ చేసింది.ఈ ఉత్తర్వుల ప్రకారం బాలిక తల్లిదండ్రులు, కాబోయే వరుడు అతని తల్లిదండ్రులు బాల్య వివాహం నిర్వహించడం లేదా అందులో పాల్గొనడం నిషేధించబడింది. అలాగే కోర్టు ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)కు ఆదేశాలు జారీ చేసింది.కోర్టు ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే, వారి మీద చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కూడా స్పష్టం చేసింది.బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనలో న్యాయవ్యవస్థ సంబంధిత అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నారని న్యాయ సహాయ న్యాయవాది ఎం. బాలకర్ణించు తెలిపారు. ప్రతి చిన్నారికి భారత రాజ్యాంగం ద్వారా విద్య, ఆరోగ్యం, భద్రతతో కూడిన బాల్యాన్ని అనుభవించే హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు.సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, బాలికల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని వారి బంగారు భవిష్యత్తును కాపాడడం కోసం బాల్య వివాహాలను నిర్మించుటకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలకు విజ్ఞప్తి:ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు లేదా జరగబోతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 24 గంటలు పనిచేసే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1098 కు ఫోన్ చేయాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కమిటీ (సిడబ్ల్యుసి), బాల్య వివాహ నిషేధ అధికారికి సమాచారం అందించాలని కోరారు.

## డేటింగ్ సైట్‌లో కలిసిన జంట.. ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నారు.. డీఎన్ఏ టెస్ట్‌తో మైండ్‌బ్లాక్!



కొన్ని ప్రేమకథలు సినిమాలను తలపిస్తాయి. అయితే బ్రిటన్‌కు చెందిన పాల్, లీ ప్రేమకథ మాత్రం నిజ జీవితంలో జరిగిన అత్యంత ఆశ్చర్యకరమైన సంఘటనగా నిలిచింది. ఒక డేటింగ్ వెబ్‌సైట్ ద్వారా పరిచయమైన ఈ ఇద్దరు యువకులు క్రమంగా ప్రేమలో పడ్డారు. వారి బంధం మూడు సంవత్సరాల పాటు కొనసాగింది. ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్న తర్వాత వివాహం చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు.కొన్ని ప్రేమకథలు సినిమాలను తలపిస్తాయి. అయితే బ్రిటన్‌కు చెందిన పాల్, లీ ప్రేమకథ మాత్రం నిజ జీవితంలో జరిగిన అత్యంత ఆశ్చర్యకరమైన సంఘటనగా నిలిచింది. ఒక డేటింగ్ వెబ్‌సైట్ ద్వారా పరిచయమైన ఈ ఇద్దరు యువకులు క్రమంగా ప్రేమలో పడ్డారు. వారి బంధం మూడు సంవత్సరాల పాటు కొనసాగింది. ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్న తర్వాత వివాహం చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు.

అయితే వారి జీవితాన్ని పూర్తిగా మార్చేసే ఒక ఊహించని మలుపు ఎదురైంది. లీ తన కుటుంబ సభ్యులకు పాల్‌ను పరిచయం చేసిన సమయంలో కొందరు బంధువులు ఆశ్చర్యకరమైన విషయాన్ని గమనించారు. పాల్ ముఖం, లీ తల్లి మాజీ భర్త రాన్‌ను పోలి ఉండటమే కాకుండా, వారిద్దరి ఇంటి పేర్లు కూడా ఒకేలా ఉండటం అనుమానాలకు తావిచ్చింది.

నిజం ఏంటో తెలుసుకోవాలని భావించిన ఈ జంట 2012లో బ్రిటన్‌లో ప్రసిద్ధి చెందిన "ది జెరెమీ కైల్ షో"లో పాల్గొన్నారు. డీఎన్ఏ పరీక్ష ద్వారా తమ అనుమానాలు తొలగిపోతాయని, ఆ తర్వాత ఎలాంటి అడ్డంకులు లేకుండా పెళ్లి చేసుకోవచ్చని వారు ఆశించారు. కానీ ఫలితాలు వచ్చిన తర్వాత వారి జీవితమే తలకిందులైంది. లైవ్ షోలో డీఎన్ఏ పరీక్ష ఫలితాలను వెల్లడించిన హోస్ట్ జెరెమీ కైల్, పాల్, లీ నిజానికి అన్నదమ్ములని, ఇద్దరూ ఒకే తల్లికి జన్మించారని ప్రకటించారు. ఈ వార్త విన్న వెంటనే స్టూడియోలో ఉన్న వారంతా షాక్‌కు గురయ్యారు.

తర్వాత తెలిసిన వివరాల ప్రకారం, పాల్ చిన్నతనంలోనే తన కుటుంబానికి దూరమై, మూడేళ్ల వయసులో దత్తతకు వెళ్లాడు. అందువల్ల తన అసలు కుటుంబం గురించి అతనికి ఎలాంటి సమాచారం లేదు. అదే కారణంగా లీ తన సొంత సోదరుడని కూడా అతనికి తెలియలేదు. ఈ నిజం బయటపడిన తర్వాత ఇద్దరూ తమ ప్రేమ సంబంధాన్ని వెంటనే ముగించారు. అయితే ఒకరినొకరు పూర్తిగా కోల్పోకుండా, ప్రేమికులుగా కాకుండా సోదరులుగా, మంచి స్నేహితులుగా జీవితాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఘటన అత్యంత ఆశ్చర్యకరమైన యాదృచ్ఛిక సంఘటనలలో ఒకటిగా ఇప్పటికీ చర్చనీయాంశంగా నిలిచింది.

విలేకరుల కావలెను
WANTED REPORTERS
సమస్త ప్రజల కోసం ...... సమస్త ప్రజలతో...
సమస్త ప్రక్షాళనం
జాతీయ తెలుగు దినపత్రిక
https://epaper.samastaprakshalanam.in
మీ కలల జర్నలిజం కెరీర్‌కు ఇదే సరైన అవకాశం!
కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలుగు దినపత్రికలో పని చేయడానికి విలేకరులు కావలెను
మీ ప్రాంతంలో మీకంటూ ఒక గుర్తింపు కావాలా?
సమాజంలో మీ మాటకు విలువ రావాలా?
ప్రజల కోసం రాయడం మీ లక్ష్యమా?
అయితే "సమస్త ప్రక్షాళనం" మీకోసం వేచి ఉంది!
PRESS
అందుబాటులో ఉన్న పదవులు & ఫీజులు
మండల విలేకరులు ₹1500/-
నియోజకవర్గ ఇంచార్జ్‌లు ₹2500/-
జిల్లా ప్రతినిధులు ₹4000/-
ఇప్పుడే సంప్రదించండి: | 9959479375, 6309761306
దయచేసి టైమ్‌పాస్ కోసం కాల్ చేయవద్దు.
నిజమైన ఆసక్తి ఉన్నవారు మాత్రమే సంప్రదించండి.

# ఇలా తయారయ్యారేంట్రా బాబూ..!
# పోక్సో కేసుతో జైలు పాలైన ఇద్దరు పిల్లల తల్లి..!



ఇలా తయారయ్యారేంట్రా బాబూ..! పోక్సో కేసుతో జైలు పాలైన ఇద్దరు పిల్లల తల్లి..! ఇదో విచిత్ర కేసు.. కుటుంబ సంబంధాల విలువలను ప్రశ్నార్థకం చేసిన ఒక సంచలనాత్మక ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో ని అలీగఢ్ జిల్లాలోని ఇగ్లాస్ కోత్వాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో ఇద్దరు పిల్లల తల్లి అయిన 40 ఏళ్ల మహిళ, తన 17 ఏళ్ల మైనర్ మేనల్లుడితో అక్రమ సంబంధం కొనసాగించింది. అంతేకాదు, అతడిని బెదిరింపులకు గురిచేసి రెండున్నర సంవత్సరాల పాటు లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇదో విచిత్ర కేసు.. కుటుంబ సంబంధాల విలువలను ప్రశ్నార్థకం చేసిన ఒక సంచలనాత్మక ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో ని అలీగఢ్ జిల్లాలోని ఇగ్లాస్ కోత్వాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో ఇద్దరు పిల్లల తల్లి అయిన 40 ఏళ్ల మహిళ, తన 17 ఏళ్ల మైనర్ మేనల్లుడితో అక్రమ సంబంధం కొనసాగించింది. అంతేకాదు, అతడిని బెదిరింపులకు గురిచేసి రెండున్నర సంవత్సరాల పాటు లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.బాధిత బాలుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, మహిళ గత రెండున్నర సంవత్సరాలుగా మైనర్‌ను మానసికంగా, శారీరకంగా వేధిస్తూ అతనితో సంబంధం కొనసాగించేందుకు బలవంతం చేసేది. తన మాట వినకపోతే తప్పుడు అత్యాచార కేసులో ఇరికించి జైలుకు పంపిస్తానని తరచూ బెదిరించేదని బాలుడు వెల్లడించాడు. కుటుంబ పరువు, సామాజిక అవమానం భయంతో అతడు ఇన్నాళ్లు ఈ విషయాన్ని ఎవరితోనూ చెప్పలేక మౌనంగా భరించాడు. అయితే ఇటీవల ఆ మహిళ తనను వివాహం చేసుకోవాలని, జీవితాంతం తనతోనే ఉండాలని మైనర్‌పై ఒత్తిడి పెంచడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. దీంతో భయాందోళనకు గురైన బాలుడు జరిగిన విషయాన్ని తన తల్లికి వివరించాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు.విషయం గ్రామంలో పెద్ద చర్చకు దారితీయడంతో, పోలీసుల సమక్షంలో గ్రామ పంచాయతీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మహిళ భర్తతో పాటు బంధువులు ఆమెను ఒప్పించేందుకు ప్రయత్నించారు. భర్త ఆమెను తిరిగి కుటుంబంలోకి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆమె మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. తాను ఇకపై మైనర్ మేనల్లుడితోనే జీవిస్తానని అందరి ముందూ తేల్చి చెప్పేసింది. అంతేకాకుండా, పంచాయతీ సమావేశంలో తాను రెండున్నర నెలల గర్భవతినని, గర్భంలోని బిడ్డకు ఆ మైనర్ బాలుడే తండ్రి అని బహిరంగంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు ఎంత నచ్చజెప్పినా ఆమె తన పట్టుదలను వీడలేదు.దీంతో బాధిత బాలుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు మైనర్‌ను వైద్య పరీక్షల కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. నిందితురాలిని అదుపులోకి తీసుకుని, ఆమెపై పోక్సో చట్టంతో పాటు ఇతర సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం









## -ఎమ్మెల్యే మాణిక్ రావు

సమస్త ప్రక్షాళనం- జహీరాబాద్ఇటీవల జరిగిన జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి చెందిన 18 వార్డు నసీర్,21 వార్డు సిఫలియ - శ్యమ ,22 వార్డు ముర్తుజాలి గార్లు ఓడిపోవడం జరిగింది.... శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారు ఈరోజు వారి నివాసాలకు చేరుకొని,ప్రత్యేకంగా సమావేశమై, వారి సమస్యలు తెలుసుకుని, పార్టీ ఎల్లప్పుడూ వారితోనే ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు గారు మాట్లాడుతూ లిరాజకీయాల్లో గెలుపోటములు సహజం: ఓటమి ఒక పాఠం మాత్రమే అని ,ఓటమితో అలసట వద్దు అని అన్నారు..

అనంతరం వార్డు లో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు.

# ల్యాండ్ గ్రాబింగ్, ఫోర్జరీ, వసూళ్లకు పాల్పడుతున్న పాత నేరస్థుడి అరెస్ట్



సమస్త ప్రక్షాళనం- హైదరాబాద్హైదరాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో క్రమబద్ధమైన వసూళ్లు, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర, మరియు భూ ఆక్రమణల వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్థుడిని విజయవంతంగా అరెస్టు చేసినట్లు చాదర్‌ఘాట్ పోలీసులు ప్రకటించారు.అరెస్ట్ అయిన నిందితుడి వివరాలుమహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్, తండ్రి: దివంగత మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, వయస్సు: 61 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 19-4-14/1/2/23, బర్ఖా టవర్స్, ఫ్లాట్ నెం. 202, కింగ్స్ ఎవెన్యూ కాలనీ, బండ్లగూడ, హైదరాబాద్.కేసు సంక్షిప్త వివరాలున్యూ మలక్‌పేట్, అక్బర్ బాగ్, ఇ.నెం. 16-2-716/ఱ నివాసి, వ్యాపారవేత్త అయిన శ్రీ మహమ్మద్ నజముద్దీన్ షాకీర్ (61 సంవత్సరాలు) నుండి 02.05.2026న ఒక ఫిర్యాదు అందింది. సదరు ఫిర్యాదుదారు తన అమ్మమ్మగారైన దివంగత అమీనా బీ ద్వారా 1966, 1967 లలో రిజిస్టర్డ్ సేల్ డీడ్ల ద్వారా కొనుగోలు చేయబడిన పూర్వీకుల ఆస్తిని, తాము చట్టబద్ధంగా రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్‌లు మరియు రిజిస్టర్డ్ విల్ (మరణశాసనం) ద్వారా వారసత్వంగా పొంది, నిరంతరాయంగా అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు.2025వ సంవత్సరంలో, జీహెచ్‌ఎంసీ (+ఎవీజ) అనుమతి (=వట. చీశీ. 477331/0905/+ఎవీజ/2025, తేదీ: 05.02.2025) పొంది సదరు ఆస్తిపై నిర్మాణ పనులు ప్రారంభించగా, నిందితుడైన మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ ఆ ఆస్తిలోని కొంత భాగంపై నకిలీ యాజమాన్య హక్కులను క్లెయిమ్ చేశాడు. నకిలీ 'హిబానామా' పత్రాలు మరియు ఫోర్జరీ చేసిన స్టాంప్ పేపర్లను ఉపయోగించి, చట్టబద్ధమైన ఆస్తి యజమానులలో గందరగోళం, భయాందోళనలు సృష్టించే దురుద్దేశంతో నిందితుడు గౌరవనీయ న్యాయస్థానాలలో సివిల్ సూట్లు, రిట్ పిటిషన్లను దాఖలు చేశాడు.ఈ నేరపూరిత కుట్రలో భాగంగా, సహ నిందితుడైన ూా-2 రాజా ఫిర్యాదుదారుడి నివాసానికి పదేపదే వచ్చి, ూా-1 మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ తరపున రూ. 10 లక్షలు డిమాండ్ చేశాడు. డిమాండ్ చేసిన సొమ్ము చెల్లించకపోతే అక్రమ క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించాడు. ఆ తర్వాత, ూా-1 మరియు ూా-2 ఇద్దరూ కలిసి ఫిర్యాదుదారుడి నివాసానికి వచ్చి బహిరంగంగా డబ్బులు డిమాండ్ చేస్తూ, అక్రమంగా హత్య కేసులు బనాయిస్తామని తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేసి, బెదిరింపులకు పాల్పడ్డారు.నిందితుడి నేరాల శైలి (వీశీఱబం రాజూవత్ఱుఅఎఱ)నిందితుడైన మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ ఒక పాత నేరస్థుడు, ఇతడు ఒక క్రమబద్ధమైన నేర శైలిని కలిగి ఉన్నాడు. స్థానిక వార్తాపత్రికలలో (ముఖ్యంగా 'సియాసత్' వంటి పత్రికల్లో) విక్రయానికి ప్రకటనలు వచ్చిన ఆస్తులను లేదా కొత్తగా నిర్మిస్తున్న భవనాలను ఇతడు గుర్తిస్తాడు. అనంతరం, అదే ఫోర్జరీ చేయబడిన పత్రం నంబర్ (చీశీ. 183174)తో నకిలీ 'హిబానామా' పత్రాలను సృష్టించి, ఆ ఆస్తులపై అక్రమంగా హక్కులను క్లెయిమ్ చేస్తాడు.ఆ తర్వాత, అసలైన ఆస్తి యజమానులలో గందరగోళం, భయాందోళనలు సృష్టించడానికి తప్పుడు సివిల్ సూట్లు దాఖలు చేసి చట్టపరమైన చర్యలను ప్రారంభిస్తాడు. తన సహచరులు, మధ్యవర్తుల ద్వారా బాధితులను సుదీర్ఘ కోర్టు వ్యాజ్యాలు మరియు తప్పుడు క్రిమినల్ కేసులతో భయపెట్టి, వారి నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తాడు. ఈ తరహా క్రమబద్ధమైన మోసపూరిత శైలి ద్వారా నిందితుడు పలువురు అమాయక ఆస్తి యజమానుల నుండి సుమారు రూ. 40 లక్షలు వసూలు చేసినట్లు సమాచారం.19.06.2026 న నిందితుడు కర్ణాటకలోని బెంగళూరుకు పారిపోయినట్లు నమ్మదగిన సమాచారం అందింది. సక్షమ అధికారుల నుండి అవసరమైన అనుమతులు పొందిన తరువాత, సబ్-ఇన్‌స్పెక్టర్ మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక పోలీస్ బృందాన్ని బెంగళూరుకు పంపించడం జరిగింది.22.06.2026 మధ్యాహ్నం 12:30 గంటలకు, బెంగళూరులోని గంగనగర్‌లో ఉన్న నిందితుడి కుమారుడి నివాసంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి మునుపటి క్రిమినల్ రికార్డు (గత నేరాలు)క్రమ సంఖ్యక్రైమ్ నంబర్చట్టంలోని సెక్షన్లుపోలీస్ స్టేషన్193/2014ఖ/ం 420, 468, 506 ఞజ ు ూవషి. 156(3) జత్రీూ.జ.మదన్నపేట్ూరా232/2015ఖ/ం 420, 468, 471, 384, 506 ఞజజజూ ఱఱ, హైదరాబాద్333/2015ఖ/ం 468, 471, 384, 506, 120-దీ ఞజజజూ ఱఱ, హైదరాబాద్431/2015ఖ/ం 447, 427, 420, 468, 471, 384, 506 ఞజజజూ ఱఱ, హైదరాబాద్5191/2026ఖ/ం 308(2), 338, 340(2), 61(2)
దీచీూచాదర్‌ఘాట్ూరా6194/2026ఖ/ం 308(2), 338, 340(2), 61(2)
దీచీూచాదర్‌ఘాట్ూరా7195/2026ఖ/ం 308(2), 338, 340(2), 61(2)
దీచీూచాదర్‌ఘాట్ూరా8198/2026ఖ/ం 308(2), 338, 340(2), 61(2)
దీచీూచాదర్‌ఘాట్ూరా9199/2026ఖ/ం 308(2), 338, 340(2), 61(2)
దీచీూచాదర్‌ఘాట్ూరాపెండింగ్‌లో ఉన్న దర్యాప్తును పూర్తి చేయడానికి, నిందితుడు ూా-1 మహమ్మద్ అబ్దుల్ ఖుద్దూస్‌ను 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేయవలసిందిగా కోరుతూ 23.06.2026న నాంపల్లిలోని గౌరవనీయ ఎ××× అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం జరిగింది.నకిలీ ఆస్తి పత్రాలను సృష్టించి, అమాయక పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేసే ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు, ఆస్తి యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించడమైనది. ఇటువంటి వ్యక్తులు ఎవరైనా మిమ్మల్ని సంప్రదించినా లేదా ఇలాంటి నేరాలకు సంబంధించిన సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయగలరు.చాదర్‌ఘాట్ పిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.బి. మురారి మార్గదర్శకత్వంలో, మలక్‌పేట్ డివిజన్ ఏసీపీ శ్రీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి, చార్మినార్ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీ కె. ఎండి. మజీద్ పర్యవేక్షణలో నిందితుడిని విజయవంతంగా పట్టుకున్న చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎమ్. సురేష్ రెడ్డి మరియు వారి బృందాన్ని చార్మినార్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఱజూ) అభినందించారు.

# పలు కాలనీలను సందర్శించిన మాద్రి పృథ్వీరాజ్












సమస్త ప్రక్షాళనం- పటాన్చెరునిన్న రాత్రి కురిసిన వర్షాల కారణంగా పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీ +ఎవీజ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో పలు ఇళ్లు వరద ముంపుకు గురయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లడంతో మురుగునీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.స్థానికుల విజ్ఞప్తి మేరకు మాద్రి పృథ్వీరాజ్ గారు కాలనీలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎవీఔూదీ మేనేజర్ ప్రేమ్ గారిని సంఘటనా స్థలానికి పిలిపించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాద్రి పృథ్వీరాజ్ గారు తెలిపారు.

# మాదకద్రవ్యాల వినియోగం పై అవగాహన కార్యక్రమం





సమస్త ప్రక్షాళనం- వికారాబాద్వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో మాదక ద్రవ్యాల నిర్మూలనబి లక్ష్యంగా పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలో గ్రామబి పెద్దలతో కలిసి మాదకద్రవ్యాల నిరోధక (యాంటీ డ్రగ్స్) అవగాహన కార్యక్రమాన్నిసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాహుఫ్ నిర్వహించారు.మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,వాటి విక్రయం, రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.మాదకద్రవ్యాల మహమ్మారిని అరికట్టేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పోలీసులు పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాహుఫ్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# మాకు బతకాలని లేదు.. కలెక్టర్‌ను కారుణ్య మరణం కోరిన వృద్ధ దంపతులు..!




కొన్ని కథలు సినిమాలను మించిన భావోద్వేగాలను పంచుతాయి. జార్ఖండ్‌లోని చత్రా జిల్లాలో జరిగిన ఒక సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో లక్షలాది మంది హృదయాలను కదిలిస్తోంది. చిన్న కుటుంబ వివాదంతో 16 సంవత్సరాల క్రితం ఇంటిని విడిచి వెళ్లిపోయిన వ్యక్తి, చివరకు ఒక సాధారణ వాట్సాప్ సందేశం కారణంగా తన కుటుంబంతో తిరిగి కలిశాడు. ఈ పునఃకలయిక కథను చూసినవారంతా భావోద్వేగానికి గురవుతున్నారు.

కొన్ని కథలు సినిమాలను మించిన భావోద్వేగాలను పంచుతాయి. జార్ఖండ్‌లోని చత్రా జిల్లాలో జరిగిన ఒక సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో లక్షలాది మంది హృదయాలను కదిలిస్తోంది. చిన్న కుటుంబ వివాదంతో 16 సంవత్సరాల క్రితం ఇంటిని విడిచి వెళ్లిపోయిన వ్యక్తి, చివరకు ఒక సాధారణ వాట్సాప్ సందేశం కారణంగా తన కుటుంబంతో తిరిగి కలిశాడు. ఈ పునఃకలయిక కథను చూసినవారంతా భావోద్వేగానికి గురవుతున్నారు.

చత్రా జిల్లాకు చెందిన రమేష్ బాబు అనే వ్యక్తి సుమారు 16 సంవత్సరాల క్రితం కుటుంబ సభ్యులతో జరిగిన చిన్న గొడవ కారణంగా ఇంటిని విడిచి వెళ్లిపోయాడు. ఆ సమయంలో ఆయన భార్య, చిన్న పిల్లలను వదిలి వెళ్లిపోయారు. కుటుంబ సభ్యులు ఎన్నో సంవత్సరాలు వెతికినా ఆయన ఆచూకీ దొరకలేదు. కాలక్రమేణా ఆయన తిరిగి వస్తారనే ఆశ కూడా దాదాపు చచ్చిపోయింది. ఇంటి నుంచి వెళ్లిపోయిన తర్వాత రమేష్ జీవితం పూర్తిగా మారిపోయింది. మానసిక క్షోభ, మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన ఆయన దేశంలోని పలు నగరాల్లో తిరుగుతూ చివరకు చెన్నై వీధుల్లో నిరాశ్రయుడిగా జీవించాల్సి వచ్చింది. ఆ సమయంలో చెన్నైలో పనిచేస్తున్న 'ఉదావుమ్ కరంగళ్' అనే స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు ఆయనను గుర్తించి పునరావాస కేంద్రంలో చేర్పించారు. అక్కడ చికిత్స అందించడంతో ఆయన ఆరోగ్యం, మానసిక పరిస్థితి క్రమంగా మెరుగుపడింది.

కొంతకాలానికి రమేష్‌కు తన గత జీవితం గురించి కొన్ని జ్ఞాపకాలు తిరిగి రావడం ప్రారంభమైంది. తాను జార్ఖండ్‌కు చెందినవాడినని చెప్పడంతో ఎన్జీవో సిబ్బంది ఆయన ఫోటో, వివరాలను వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేశారు. ఆ సందేశం చివరకు జార్ఖండ్‌లోని ఒక కిరాణా దుకాణదారుడి ఫోన్‌కు చేరింది. అతను వెంటనే రమేష్‌ను గుర్తించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. ఈ కథలో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, రమేష్ ఇంటిని విడిచి వెళ్లినప్పుడు అతని కుమారుడికి కేవలం ఐదేళ్ల వయస్సు మాత్రమే. ఇప్పుడు ఆ కుమారుడు ఉద్యోగం కోసం చెన్నైలోనే నివసిస్తుండటం విశేషం. మరింత ఆశ్చర్యకరంగా, రమేష్ చికిత్స పొందుతున్న పునరావాస కేంద్రానికి అతని కుమారుడు ఉంటున్న ప్రాంతం కేవలం కొన్ని కిలోమీటర్ల దూరంలోనే ఉంది. సమాచారం అందుకున్న కొద్ది గంటల్లోనే తండ్రీకొడుకులు చెన్నైలో కలుసుకున్నారు. 16 సంవత్సరాల తర్వాత జరిగిన ఆ కలయిక అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. అనంతరం జూన్ 21న రమేష్ తన స్వగ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను కలిశాడు. ఒక సాధారణ వాట్సాప్ సందేశం, 16 సంవత్సరాలుగా విడిపోయిన కుటుంబాన్ని తిరిగి ఒక్కటి చేసింది.

# అమెరికాలో స్థిరపడాలనుకునే భారతీయులకు షాక్.. పౌరసత్వం, గ్రీన్ కార్డ్ ఖర్చులు భారీగా పెంపు!




అమెరికాలో స్థిరపడాలని కలలు కంటున్న లక్షలాది మంది వలసదారులకు, ముఖ్యంగా భారతీయులకు, డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొత్త షాక్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తోంది. అమెరికా పౌరసత్వం, గ్రీన్ కార్డ్‌లకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియను మరింత ఖరీదుగా మార్చే కొత్త నిబంధనలను అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (ఋఉా) ప్రతిపాదించింది. ఈ మార్పులు అమల్లోకి వస్తే, అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తూ పౌరసత్వం పొందాలని ఆశిస్తున్న లక్షలాది మంది వలసదారులపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. అమెరికాలో స్థిరపడాలని కలలు కంటున్న లక్షలాది మంది వలసదారులకు, ముఖ్యంగా భారతీయులకు, డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొత్త షాక్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తోంది. అమెరికా పౌరసత్వం, గ్రీన్ కార్డ్‌లకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియను మరింత ఖరీదుగా మార్చే కొత్త నిబంధనలను అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (ఋఉా) ప్రతిపాదించింది. ఈ మార్పులు అమల్లోకి వస్తే, అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తూ పౌరసత్వం పొందాలని ఆశిస్తున్న లక్షలాది మంది వలసదారులపై ప్రత్యక్ష ప్రభావం పడనుంది. ప్రతిపాదిత నిబంధనల ప్రకారం, అమెరికా పౌరసత్వం కోసం దాఖలు చేసే ఫారం చీ-400 రుసుము భారీగా పెరగనుంది. ప్రస్తుతం కాగితంపై దాఖలు చేసే దరఖాస్తుకు 760 డాలర్లు వసూలు చేస్తుండగా, దాన్ని 1,330 డాలర్లకు పెంచాలని ఋఉా ప్రతిపాదించింది. అంటే దాదాపు 75 శాతం పెరుగుదల. అలాగే ఆన్‌లైన్ దరఖాస్తు రుసుము 710 డాలర్ల నుంచి 1,280 డాలర్లకు పెరగనుంది. ఇది 80 శాతం వరకు పెరుగుదలగా చెప్పవచ్చు.

అయితే తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు కొంత ఉపశమనం కల్పించారు. ఫెడరల్ పేదరిక ప్రమాణాల ప్రకారం 400 శాతం కంటే తక్కువ ఆదాయం ఉన్నవారికి ప్రస్తుతం అమల్లో ఉన్న 380 డాలర్ల తగ్గింపు రుసుమును కొనసాగించాలని ప్రతిపాదించారు. కానీ పూర్తిస్థాయి రుసుము మినహాయింపు అవకాశాన్ని తొలగించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఈ ప్రతిపాదనపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించేందుకు 60 రోజుల గడువు ఇవ్వబడింది. ఆ ప్రక్రియ పూర్తయ్యాకే తుది నిర్ణయం తీసుకోనున్నారు. అయినప్పటికీ, ఈ మార్పులు అమల్లోకి వస్తే అమెరికాలో స్థిరపడాలనుకునే వలసదారులపై ఆర్థిక భారం గణనీయంగా పెరగనుంది. అమెరికాలో భారతీయుల సంఖ్య ప్రస్తుతం 60 లక్షలకు పైగా ఉంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, అందులో 37 లక్షలకుపైగా భారతీయ సంతతి వ్యక్తులు ఉండగా, 23 లక్షలకు పైగా ప్రవాస భారతీయులు (చీ=×) ఉన్నారు. 2024లో సుమారు 66,800 మంది భారతీయులు గ్రీన్ కార్డులు పొందారు. అయితే ఇది 2022తో పోలిస్తే గణనీయంగా తగ్గిన సంఖ్య. ఇప్పటికే హెచ్-1బీ వీసా విధానాల్లో మార్పులు, కఠిన నిబంధనలతో భారతీయ ఐటీ నిపుణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పౌరసత్వం, గ్రీన్ కార్డ్ దరఖాస్తు రుసుములు పెరిగితే అమెరికాలో స్థిరపడాలనుకునే భారతీయులపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# యువకుడి ప్రాణం తీసి ఇయర్‌ఫోన్లు.. సంగీతం మోజులో చావుకొని తెచ్చుకున్నాడు..!



బీహార్‌లోని పూర్ణియా జిల్లాలో జరిగిన విషాదకర ఘటన మరోసారి మొబైల్ ఫోన్లు, ఇయర్‌ఫోన్ల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేసేలా చేసింది. చెవుల్లో ఇయర్‌ఫోన్లు పెట్టుకుని, మొబైల్‌లో సంగీతం వింటూ.. రైల్వే ట్రాక్‌పై నడుస్తున్న 32 ఏళ్ల యువకుడు రైలు హారన్ వినలేక ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన జలాల్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కతిహార్-జోగ్బాని రైల్వే మార్గంలో మంగళవారం చోటుచేసుకుంది. బీహార్‌లోని పూర్ణియా జిల్లాలో జరిగిన విషాదకర ఘటన మరోసారి మొబైల్ ఫోన్లు, ఇయర్‌ఫోన్ల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేసేలా చేసింది. చెవుల్లో ఇయర్‌ఫోన్లు పెట్టుకుని, మొబైల్‌లో సంగీతం వింటూ.. రైల్వే ట్రాక్‌పై నడుస్తున్న 32 ఏళ్ల యువకుడు రైలు హారన్ వినలేక ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన జలాల్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కతిహార్-జోగ్బాని రైల్వే మార్గంలో మంగళవారం (జూన్ 23) చోటుచేసుకుంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జలాల్‌గఢ్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఉన్న 27, 28 నంబర్ గేట్ల మధ్య అశోక్ రిషి అనే యువకుడు ట్రాక్ వెంబడి నడుస్తున్నాడు. అదే సమయంలో కతిహార్ నుంచి జోగ్బాని వెళ్తున్న డౌన్ ప్యాసింజర్ రైలు నంబర్ 75753 వెనుక నుంచి వేగంగా వచ్చింది. లోకో పైలట్ పలుమార్లు హారన్ మోగించినప్పటికీ, ఇయర్‌ఫోన్లలో సంగీతం వింటున్న అశోక్‌కు ఆ శబ్దం వినిపించలేదు. కొన్ని క్షణాల్లోనే రైలు అతడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద తీవ్రతకు అతని శరీరం ఛిద్రమైపోయింది. అనంతరం రైలు డ్రైవర్ జలాల్‌గఢ్ స్టేషన్‌కు చేరుకుని అధికారులకు సమాచారం అందించాడు. వెంటనే పోలీసులు, రైల్వే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంలో యువకుడి మొబైల్ ఫోన్ పూర్తిగా ధ్వంసమైపోవడంతో అతడిని గుర్తించడం మొదట కష్టమైంది. అయితే పగిలిపోయిన ఫోన్ నుంచి సిమ్ కార్డును స్వాధీనం చేసుకున్న పోలీసులు, దానిని మరో ఫోన్‌లో అమర్చి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. దీంతో మృతుడు దిగ్గి గ్రామానికి చెందిన అశోక్ రిషిగా గుర్తించారు. సోమవారం అత్తమామల ఇంటికి వెళ్లిన అశోక్, మంగళవారం ఉదయం ఇంటికి తిరిగి వస్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అవసరమైన చట్టపరమైన ప్రక్రియల అనంతరం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన రైల్వే ట్రాక్‌ల సమీపంలో మొబైల్ ఫోన్లు, ఇయర్‌ఫోన్లు ఉపయోగించడం ఎంత ప్రమాదకరమో మరోసారి గుర్తు చేసింది.

## ఐఆర్‌సీటీసీ సీఎండీ సంజయ్ కుమార్ జైన్ రాజీనామా

భారతీయ రైల్వేలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (×=ఋజ) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (జవీణ) సంజయ్ కుమార్ జైన్ తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. సంజయ్ జైన్ రాజీనామాను కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదించగా.. ఇది జూలై 20 నుంచి అమల్లోకి వస్తుందని సంస్థ స్పష్టం చేసింది. ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి జూన్ 22న తమకు లేఖ అందినట్లు ఐఆర్‌సీటీసీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన ఫైలింగ్‌లో పేర్కొంది. బాధ్యతల బదిలీ ప్రక్రియ సజావుగా సాగేందుకు జైన్ జూలై 20వ తేదీ వరకు సీఎండీగా కొనసాగుతారు. తదుపరి సీఎండీ అదనపు బాధ్యతలకు సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది. 1990 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (×ూా) అధికారి అయిన సంజయ్ జైన్, 2024 ఫిబ్రవరి 14న ఐఆర్‌సీటీసీ సీఎండీగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవీకాలంలో సంస్థ గణనీయమైన విజయాలు సాధించింది. ముఖ్యంగా ఐఆర్‌సీటీసీ 'మినీరత్న' హోదా నుంచి 'నవరత్న' స్థాయికి ఎదగడంతో పాటు, ప్రభుత్వ రంగ సంస్థల జాబితాలో 'షెడ్యూల్-బి' నుంచి 'షెడ్యూల్-ఎ'కు ఉన్నతి సాధించింది. "నా పదవీకాలంలో నాకు సహకరించిన అధికారులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఐఆర్‌సీటీసీ భవిష్యత్తులో మరింత వృద్ధిని సాధిస్తుందని ఆశిస్తున్నాను" అని జైన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# చిన్న చిన్న కారణాలకే 8 హత్యలు- ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన 'సైకో కిల్లర్'- మద్యంలో విషం కలిపి దారుణం



ఛత్తీస్‌గఢ్‌లో సంచలనం సృష్టించిన వరుస హత్యల కేసును పోలీసులు ఛేదించారు. బలోదాబజార్ జిల్లా కస్డోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్వే గ్రామంలో ఫిబ్రవరి నుంచి మే 14 మధ్య జరిగిన 8 అనుమానాస్పద మరణాల వెనుక ఒకే వ్యక్తి ఉన్నట్లు తేలింది. రామ్‌సాయ్ జైస్వాల్ అనే వ్యక్తిని ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయగా, అతడే 8 హత్యలు చేసినట్లు అంగీకరించాడు. జూన్ 6న గ్రామస్థులు 8 మంది అనుమానాస్పదంగా మరణించారని, వీటి వెనుక రామ్‌సాయ్ హస్తం ఉండొచ్చని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టారు. ఏడుగురి మృత దేహాలను వెలికితీసి పోస్ట్ మార్టం నిర్వహించగా, మరో వ్యక్తి మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులు ఇప్పటికే దహనం చేశారు. డీఎన్ఏ, విసెరా నమూనాలను ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించారు.

మద్యంలో విషం కలిపి హత్యలు

దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. రామ్‌సాయ్ గ్రామంలోని ఒక వ్యక్తి దగ్గర ఎలుకల మందు పేరుతో విషపదార్థాన్ని తెచ్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మొదట ఒక కుక్కపై పరీక్షించి, తర్వాత తను కక్ష పెట్టుకున్న వ్యక్తులను టార్గెట్ చేసుకున్నాడు. మద్యంలో విషం కలిపి తాగించడంతో బాధితులు ఒక్కొక్కరుగా మరణించారు. పోలీసుల విచారణలో నిందితుడు షాకింగ్ విషయాలు వెల్లడించాడు. చిన్న చిన్న గొడవలు, పాత కక్షలు, తిట్లు, అనుమానాలు, అప్పుల వివాదాలు, చేతబడి చేస్తున్నారనే అనుమానాలతోనే హత్యలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. వీరిలో 8 మంది చనిపోగా, ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు.

హత్య కేసుల వివరాలు- ఎలా ప్లాన్ చేశాడంటే!

ఫిబ్రవరి 6న తరచూ తిడుతున్నాడని, ఇంకా మందు తాగించమని బలవంతం చేస్తున్నాడన్న కారణంతో బద్రీ అనే వ్యక్తిని విషం కలిపిన మద్యం తాగించి హత్య చేశాడు.

తర్వాత ఎన్నికల సమయంలో గొడవ పడ్డాడని ఫిబ్రవరి 20న బుధాలు అనే వ్యక్తికి విషమిచ్చి చంపాడు.

మార్చి 12న తన భార్యపై కన్నేశాడన్న కోపంతో ఛట్టురామ్ అనే వ్యక్తిని మందులో విషం కలిపి తాగించి హత్యచేశాడు.

భూ వివాదం నేపథ్యంలో బుధ్‌రామ్ అనే వ్యక్తిని మార్చి 20న చంపేశాడు. ( పోస్టు మార్టం నిర్వహించని ఎనిమిదో మృతదేహం ఇతనిదే. కుటంబ సభ్యులే ఇతనికి అంత్యక్రియలు చేశారు)

తనను తరచుగా తిడుతున్నాడన్న కారణంతో మార్చి 31న వినోద్ కుమార్ అనే వ్యక్తిని విషమిచ్చి చంపాడు.

తనపై క్షుద్రపూజలు (చేతబడి) చేస్తున్నాడనే అనుమానంతో గజానంద్‌ను ఏప్రిల్ 28న హతమార్చాడు.

చైతూ రామ్ అనే వ్యక్తి దగ్గర నిందితుడు రూ. 50 వేలు అప్పు తీసుకున్నాడు. ఆ అప్పు, వడ్డీ నుంచి తప్పించుకునేందుకు ఏప్రిల్ 29న అతనికి బోరాక్స్ కలిపిన మద్యం ఇచ్చి చంపేశాడు.

2023 ఎన్నికల నాటి పాత గొడవలు, ఎగతాళి చేస్తున్నాడన్న కోపంతో మహేత్రూ రామ్‌ను మే 14న చంపేశాడు.

మధ్యలో ఏప్రిల్ 14న కార్తిక్ అనే వ్యక్తికి కూడా ఇతరుల మాదిరిగానే మద్యంలో బోరాక్స్ కలిపివ్వగా, అతను తీవ్ర అనారోగ్యానికి గురైనా ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ప్రాణాలతో బయటపడ్డాడు.

అంత్యక్రియలు నిర్వహించి అలా తప్పించుకున్నాడు!

హత్యలు జరిగిన తర్వాత నిందితుడు ఎవరికీ అనుమానం రాకుండే ఉండేందుకు బాధితుల్ని ఆస్పత్రికి తీసుకెళ్లడం సహా తర్వాత వారి అంత్యక్రియలను కూడా అతడే స్వయంగా నిర్వహించేవాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రారంభంలో పోలీసులను కూడా తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినా పలు టెక్నికల్ క్లూస్, గ్రామస్తుల వాంగ్మూలాల ఆధారంగా ప్రశ్నించగా నేరాల్ని అంగీకరించాడు. దీంతో నిందితుడిపై 8 హత్యలు, ఒక హత్యాయత్నం కేసులు నమోదు చేసినట్లు బలోదాబజార్ ఎస్పీ ఓం ప్రకాశ్ శర్మ తెలిపారు.

# మరికొన్ని రోజుల్లో పెళ్లి.. ఫొటోషూట్‌కి పిలిచి లోయలోకి తోసేసిన కాబోయే భార్య.. ఆ తర్వాత

మరికొన్ని రోజుల్లో పెళ్లి.. ఫొటోషూట్‌కి పిలిచి లోయలోకి తోసేసిన కాబోయే భార్య.. ఆ తర్వాత పెళ్లికి మరికొన్ని రోజులు మాత్రమే ఉండగా మహారాష్ట్రలో జరిగిన ఓ యువ పారిశ్రామికవేత్త మృతి కేసు సంచలనంగా మారింది. ప్రముఖ వ్యాపారవేత్త కుమారుడు కేతన్ అగ్రవాల్ తన కాబోయే భార్య సియా గోయల్ పుట్టినరోజు సందర్భంగా లోహగడ్ కోటకు వెళ్లాడు. ట్రెక్కింగ్ అనంతరం ఫొటోషూట్ చేస్తుండగా కాలు జారి లోయలో పడ్డాడని తొలుత భావించినా, పోలీసుల దర్యాప్తులో ఇది ప్రమాదం కాదని, హత్యగా తేలినట్లు పోలీసులు చెబుతున్నారు.మరి కొన్ని రోజుల్లో పెళ్లి.. ఫొటో షూట్ కోసం అమ్మాయి అబ్బాయి వెళ్లారు.. కట్ చేస్తే.. అబ్బాయిలో లోయలో పడి మరణించాడు.. ఫోటో షూట్ కోసం పిలిచి.. పెళ్లి చేసుకోబోయే అమ్మాయి.. ఆమె ప్రియుడు లోయలోకి తోసేసినట్లు ఆరోపణలు రావడం కలకలం రేపింది. ప్రమాదంగా భావించిన ఘటనలో హత్య వ్యవహారం బయటపడడంతో.. కాబోయే భార్య, ఆమె స్నేహితుడిని పోలీసులు అదుపు తీసుకొని తమదైన శైలిలో విచారణ మొదలుపెట్టారు. ఈ షాకింగ్ ఘటన మహారాష్ట్రలో కలకలం రేపింది.. మహారాష్ట్రలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం లోహగడ్ కోట వద్ద జరిగిన ఓ యువకుడి మృతి కేసు సంచలన మలుపు తిరిగింది. తొలుత ట్రెక్కింగ్ సందర్భంగా జరిగిన ప్రమాదంగా భావించగా.. పోలీసుల దర్యాప్తులో హత్యగా తేలింది. పెళ్లికి సిద్ధమవుతున్న ఓ యువ పారిశ్రామికవేత్త లోయలో పడి మృతి చెందగా, ఇప్పుడు ఆ మరణం వెనుక ప్రేమ, కుట్ర, నమ్మక ద్రోహంతో ఈ హత్య చేయించారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి

మహారాష్ట్ర పోలీసుల దర్యాప్తులో ప్రముఖ వ్యాపార కుటుంబానికి చెందిన కేతన్ అగ్రవాల్.. తనకు కాబోయే భార్య సియా గోయల్ పుట్టినరోజు సందర్భంగా ఆమెతో కలిసి లోహగడ్ కోటకు వెళ్లాడు. పెళ్లి సందర్భంగా ఫొటో షూట్ కూడా ప్లాన్ చేసుకున్నారు. ట్రెక్కింగ్ అనంతరం కొండ అంచున ఫోటోలు దిగుతున్న సమయంలో కేతన్ కాలు జారి లోయలో పడిపోయాడని అందర్నీ నమ్మించే ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేసిన మహారాష్ట్ర పోలీసులు అన్ని కోణాల్లో విచారించగా ఈ ఘటనను ప్రమాదవశాత్తూ జరగలేదు ఇందులో ఏదో రహస్యం దాగి ఉంది అంటూ తమదైన శైలిలో విచారణ ప్రారంభించారు.అయితే లోణావాలా గ్రామీణ పోలీసులు ఘటనపై లోతుగా దర్యాప్తు చేపట్టగా.. అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. కేతన్ ప్రమాదవశాత్తూ పడిపోలేదని, అతడిని ఉద్దేశపూర్వకంగా లోయలోకి తోసివేసి హత్య చేశారని తేలింది. దర్యాప్తులో భాగంగా సియా గోయల్‌కు అత్యంత సన్నిహితుడైన ఓ యువకుడి పాత్రపై పోలీసులు దృష్టి సారించారు. ప్రాథమిక విచారణలో అతడే కేతన్‌ను లోయలోకి తోసినట్లు తేలింది. దీంతో సియా గోయల్‌తో పాటు ఆమె ప్రియుడిగా భావిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఈ కేసులో మరో ఆసక్తికర విషయం కూడా ఉంది.. అదే అదేంటంటే సియా గోయల్ ప్రముఖ మసాలా వ్యాపారవేత్త కుమార్తె కాగా, కేతన్ అగ్రవాల్ ప్రముఖ పారిశ్రామికవేత్త విశాల్ అగ్రవాల్ కుమారుడు. వీరిద్దరి వివాహం త్వరలో జైపూర్‌లో అత్యంత వైభవంగా జరగాల్సి ఉంది. పెళ్లి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తికావచ్చిన దశలో ఉండగా, అతిథుల రాకపోకల కోసం రెండు ప్రత్యేక విమానాలు కూడా బుక్ చేసినట్లు కుటుంబ సభ్యులు చెప్పుకొస్తున్నారు పోలీసుల విచారణలో సియా అతనితో వివాహం చేసుకోవడం ఇష్టం లేకే ఇలా చేసిందని పోలీస్ ఇన్వెస్టిగేషన్ లో తేలినట్లు తెలుస్తోంది.





ఈ నేపథ్యంలో ఆమె తన స్నేహితుడి సహాయంతో హత్యకు కుట్ర పన్నిందా..? అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై మహారాష్ట్ర డిజిపి అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ పలు విషయాలు బయటకు వస్తున్నాయి. ఇప్పటివరకు ప్రమాదంగా కనిపించిన ఘటన వెనుక హత్య కోణం బయటపడటంతో ఈ కేసు మహారాష్ట్రలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేతన్ మృతికి అసలు కారణం ఏమిటి? ఇందులో మరెవరైనా ఉన్నారా..? అన్న విషయాలు పోలీసుల తదుపరి దర్యాప్తులో తేలనున్నాయి.

# త్వరగా నిద్రలేవడం ఎందుకు మంచిది? నిపుణులు చెప్పిన కారణాలు



త్వరగా నిద్రలేవడం ఎందుకు మంచిది? నిపుణులు చెప్పిన కారణాలు

ఝుతీశ్రీఎ వీశీతీఅఱఅస్త్ర =శీబ్‌ఱఅవ: ఉదయాన్నే త్వరగా నిద్రలేవడం వల్ల ఒత్తిడి తగ్గడం, బరువు నియంత్రణ, ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడటం, మంచి నిద్ర, సానుకూల ఆలోచనలు పెరగడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమమైన అలవాటుగా నిపుణులు సూచిస్తున్నారు..

మన పెద్దలు ఎప్పుడూ సూర్యోదయానికి ముందే నిద్రలేచి రోజును ప్రారంభించాలని చెబుతుంటారు. అయితే ఆధునిక జీవనశైలిలో చాలామంది రాత్రిళ్లు ఆలస్యంగా నిద్రపోయి, ఉదయం ఆలస్యంగా లేస్తున్నారు. ఈ అలవాటు బద్ధకాన్ని పెంచడమే కాకుండా ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉదయాన్నే త్వరగా నిద్రలేవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

### ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా ఉంటుంది

ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం వల్ల రోజువారీ పనులు హడావిడిగా మారుతాయి. దీనివల్ల ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. అయితే ఉదయాన్నే త్వరగా లేస్తే పనులను ప్రశాంతంగా, సమయానికి పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో మానసిక ఒత్తిడి తగ్గి రోజంతా ఉత్సాహంగా ఉండగలుగుతారు.

### బరువు నియంత్రణకు సహాయపడుతుంది

త్వరగా నిద్రలేవడం వల్ల వ్యాయామం చేయడానికి తగిన సమయం దొరుకుతుంది. ఉదయం చేసే వ్యాయామం శరీరంలోని క్యాలరీలను వేగంగా ఖర్చు చేయడంలో సహాయపడటంతో పాటు బరువు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

### ఊపిరితిత్తులకు మేలు

ఉదయం వేళల్లో వాతావరణం స్వచ్ఛంగా ఉంటుంది. ఈ సమయంలో నడక లేదా వ్యాయామం చేయడం ద్వారా ఊపిరితిత్తులకు శుభ్రమైన గాలి అందుతుంది. ముఖ్యంగా పార్కులు లేదా పచ్చని వాతావరణంలో లోతైన శ్వాస తీసుకోవడం శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది

ఉదయాన్నే త్వరగా లేచే వారు సాధారణంగా రాత్రి కూడా త్వరగా నిద్రపోతారు. దీంతో శరీరానికి అవసరమైన విశ్రాంతి లభించి నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. మంచి నిద్ర శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరం.

### సానుకూల ఆలోచనలు పెరుగుతాయి

రోజువారీ హడావిడి ప్రారంభం కాకముందే కొంత సమయం ప్రశాంతంగా గడపడం వల్ల మనసుకు ప్రశాంతత లభిస్తుంది. ఉదయం ధ్యానం, యోగా లేదా నిశ్శబ్దంగా గడపడం ద్వారా మెదడుకు తగిన ఆక్సిజన్ అందుతుంది. ఇది సానుకూల ఆలోచనలను పెంచి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

### ఆరోగ్యకరమైన జీవనశైలికి తొలి అడుగు

ఉదయాన్నే త్వరగా నిద్రలేవడం ఒక చిన్న అలవాటులా కనిపించినప్పటికీ, ఇది ఆరోగ్యకరమైన జీవనశైలికి బలమైన పునాది వేస్తుంది. ఒత్తిడి తగ్గడం, బరువు నియంత్రణ, మెరుగైన నిద్ర, శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అందుకే ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలనుకునే వారు ఈ అలవాటును తమ జీవితంలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కోపం వచ్చినప్పుడు మౌనం ఎందుకు ఉత్తమ పరిష్కారం? నిపుణులు చెప్పిన నిజాలు

కోపం వచ్చినప్పుడు మౌనం ఎందుకు ఉత్తమ పరిష్కారం? నిపుణులు చెప్పిన నిజాలు

కోపం మనిషి జీవితంపై తీవ్ర ప్రభావం చూపే భావోద్వేగం. కోపంలో తీసుకునే నిర్ణయాలు, మాట్లాడే మాటలు సంబంధాలను దెబ్బతీయడంతో పాటు జీవితాంతం పశ్చాత్తాపానికి కారణమవుతాయి. అందుకే కోపాన్ని నియంత్రించుకోవడం చాలా ముఖ్యం. మౌనం పాటించడం, లోతైన శ్వాస తీసుకోవడం, సంగీతం వినడం, నడక వంటి సులభమైన అలవాట్లు కోపాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మనసును ప్రశాంతపరిచి ఒత్తిడిని కూడా తగ్గిస్తాయి..

కోపం అనేది సహజమైన భావోద్వేగమే అయినప్పటికీ, అది అదుపు తప్పితే వ్యక్తిగత జీవితం, సంబంధాలు, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కోపంలో పలికిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు జీవితాంతం పశ్చాత్తాపానికి కారణమయ్యే అవకాశం ఉంటుంది. అందుకే కోపాన్ని నియంత్రించుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరం. కొన్ని సులభమైన అలవాట్లు, జీవనశైలి మార్పుల ద్వారా కోపాన్ని సమర్థవంతంగా అదుపులో ఉంచుకోవచ్చు.

కోపం వచ్చినప్పుడు మౌనంగా ఉండండి

కోపంగా ఉన్న సమయంలో వెంటనే స్పందించడం కంటే కొద్దిసేపు మౌనంగా ఉండటం ఉత్తమం. ఆ సమయంలో మాట్లాడే మాటలు అనవసర గొడవలకు దారితీయవచ్చు. మౌనం పాటించడం వల్ల పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా నివారించవచ్చు. మీకు కోపం ఎక్కువగా వస్తున్నట్లు అనిపిస్తే ఆ ప్రదేశం నుంచి కొద్దిసేపు దూరంగా వెళ్లండి. స్వచ్ఛమైన గాలి ఉండే పార్క్, తోట లేదా ప్రశాంతమైన ప్రదేశంలో కొంతసేపు గడపడం మనసును ప్రశాంతపరుస్తుంది.

సంగీతం వినడం అలవాటు చేసుకోండి

మీకు ఇష్టమైన పాటలు లేదా ప్రశాంతతను కలిగించే సంగీతం వినడం ద్వారా కోపం తగ్గించుకోవచ్చు. సంగీతం మెదడును రిలాక్స్ చేసి భావోద్వేగాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. కోపం లేదా ఒత్తిడి ఉన్నప్పుడు కొద్దిసేపు వేగంగా నడవడం మంచిది. ఇది ఒత్తిడి హార్మోన్లను తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచుతుంది. ముఖ్యంగా ప్రకృతి మధ్యలో నడవడం మరింత ప్రయోజనకరం.

కోపం వచ్చినప్పుడు కళ్లను మూసుకుని నెమ్మదిగా లోతైన శ్వాస తీసుకుని వదలడం మంచి ఫలితాలు ఇస్తుంది. ఇలా 8 నుంచి 10 సార్లు చేయడం ద్వారా మనసు ప్రశాంతంగా మారుతుంది. శరీరాన్ని సాగదీయడం ద్వారా కండరాల్లోని ఒత్తిడి తగ్గుతుంది. అలాగే యోగా, ధ్యానం, సైక్లింగ్, నృత్యం వంటి కార్యకలాపాలు భావోద్వేగాలను నియంత్రించడంలో సహాయపడతాయి.



మితిమీరిన కోపం వల్ల కలిగే నష్టాలు

జీర్ణక్రియపై ప్రభావం

అధిక కోపం జీర్ణవ్యవస్థ పనితీరును దెబ్బతీస్తుంది. దీని వల్ల కడుపునొప్పి, ఎసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తవచ్చు.

గుండె ఆరోగ్యానికి ముప్పు

కోపం వచ్చినప్పుడు అడ్రినలిన్, కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇవి గుండె స్పందన వేగాన్ని, రక్తపోటును పెంచి గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని పెంచవచ్చు.నిరంతర కోపం, ఒత్తిడి కారణంగా నిద్రలేమి సమస్యలు తలెత్తవచ్చు. సరైన నిద్ర లేకపోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ దెబ్బతింటాయి. కోపం ప్రతి ఒక్కరికీ వస్తుంది. అయితే దాన్ని ఎలా నియంత్రించుకుంటామన్నదే ముఖ్యమైన విషయం. చిన్న చిన్న అలవాట్ల మార్పులతో కోపాన్ని అదుపులో ఉంచి ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు. కోపాన్ని జయించడం అంటే కేవలం భావోద్వేగాన్ని నియంత్రించడం మాత్రమే కాదు, మన ఆరోగ్యాన్ని మరియు సంబంధాలను కూడా కాపాడుకోవడం.

# రాగి పాత్రలో నీరు తాగుతున్నారా? ఈ 3 తప్పులు అస్సలు చేయకండి, లాభాలకు బదులు నష్టపోతారు!

ఆయుర్వేదంలో రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీటిని తాగడం శరీరానికి అత్యంత ప్రయోజనకరం. రాగి పాత్రలో కొన్ని గంటలపాటు నిల్వ ఉంచిన నీరు, శరీరానికి అవసరమైన రాగి అయాన్‌లను (సూక్ష్మపోషకాలను) గ్రహిస్తుందని నిపుణులు నమ్ముతారు. అయితే, ప్రతి మంచి వస్తువులాగే దీనిని కూడా సరైన పద్ధతిలో ఉపయోగించకపోతే, అవి మేలు చేయకపోగా శరీరానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని ఆయుర్వేద వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఆధునిక కాలంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగిన తర్వాత చాలా మంది రాగి బాటిళ్లు, పాత్రలలో నీటిని తాగడం ఒక దినచర్యగా మార్చుకున్నారు. అయితే సరైన అవగాహన లేకుండా వీటిని ఉపయోగించడం వల్ల శరీరానికి లాభాల కంటే నష్టాలే ఎక్కువగా జరుగుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాగి పాత్రలను తప్పుగా ఉపయోగిస్తే, అవి ప్రయోజనాలకు బదులుగా శరీరానికి హానికరంగా మారతాయి. ముఖ్యంగా రాగి పాత్రలను ఉపయోగించేటప్పుడు ప్రతి ఒక్కరూ నివారించవలసిన ఆ మూడు ముఖ్యమైన తప్పుల గురించి తెలుసుకుందాం.

1. నీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడం చాలా మంది రాగి పాత్రలలో లేదా బాటిళ్లలో నీటిని ఒక రోజంతా లేదా కొన్ని రోజుల పాటు అలానే నిల్వ ఉంచుతుంటారు. కానీ రాగి పాత్రలలో నీటిని కేవలం పరిమిత కాలం పాటు మాత్రమే నిల్వ ఉంచడం ఉత్తమం. సాధారణంగా 6 నుండి 8 గంటల సమయం దీనికి సరిపోతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అంతకంటే ఎక్కువ కాలం నిల్వ ఉంచిన నీరు అధిక మొత్తంలో రాగిని



రాగి పాత్రలో నీరు ఉంచేటప్పుడు 99 శాతం మంది చేసే పొరపాట్లు ఇవే..

గ్రహిస్తుంది, ఇది కొంతమంది శరీరానికి అస్సలు మంచిది కాదు. అందువల్ల, రాగి పాత్రలలో ఎల్లప్పుడూ తాజా నీటిని నింపుకుంటూ, దానిని క్రమం తప్పకుండా మార్చుకోవడం చాలా ముఖ్యం.2. ఆమ్ల పదార్థాలను నిల్వ చేయడం నిమ్మరసం, చింతపండు నీరు, వెనిగర్, విభిన్న రకాల జ్యూస్‌లు లేదా ఇతర ఆమ్ల (సిట్రిక్) గుణాలున్న పదార్థాలను రాగి పాత్రలలో ఎప్పుడూ నిల్వ చేయకూడదు. పుల్లని పదార్థాలు రాగి లోహంతో రసాయనిక చర్య జరిపి, ఆరోగ్యానికి ఎంతో హాని కలిగించే ప్రమాదకరమైన సమ్మేళనాలను ఏర్పరుస్తాయి. ఆయుర్వేదం ప్రకారం ఇది శరీరానికి అత్యంత హానికరం. అందుకే రాగి పాత్రలను కేవలం సాధారణ మంచినీటిని నిల్వ చేయడానికి మాత్రమే ఉపయోగించాలి.

3. పాత్రను క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోవడం రాగి పాత్రల ఉపరితలంపై కాలక్రమేణా ఒక ప్రత్యేకమైన పొర ఏర్పడి, వాటి మెరుపును తగ్గిస్తుంది. ఈ పాత్రలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోతే, వాటి పరిశుభ్రత దెబ్బతిని బ్యాక్టీరియా చేరే అవకాశం ఉంది. రాగి పాత్రలను లోపల, బయట శుభ్రం చేయడానికి నిమ్మరసం, ఉప్పు లేదా మార్కెట్లో లభించే రాగి క్లీనర్‌లను ఉపయోగించవచ్చు. ఇలా చేయడం వల్ల పాత్రలు చూడటానికి అందంగా ఉండటమే కాకుండా, వాటిలోని నీరు తాగడానికి కూడా సురక్షితంగా ఉంటుంది.

రోజంతా కేవలం రాగి పాత్రలోని నీటినే తాగే బదులు, దానిని మీ దినచర్యలో ఒక సమతుల పద్ధతిలో మాత్రమే చేర్చుకోవాలి. ఒకవేళ ఎవరికైనా ముందు నుంచే కాలేయం (లివర్), మూత్రపిండాలు (కిడ్నీలు) లేదా ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉంటే, వారు సొంతంగా కాకుండా వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే రాగి పాత్రలోని నీటిని తాగడం మంచిది.

# ఆకలిగా లేకపోయినా తెగ తినేస్తున్నారా..? ఆరోగ్యంగా ఉండాలంటే మీ శరీరం ఇచ్చే సంకేతాలు వినండి

ప్రస్తుత బిజీ జీవనశైలిలో చాలా మంది సమయానికి భోజనం చేయడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే, నిజంగా ఆకలిగా ఉన్నప్పుడు తింటున్నామా లేదా కేవలం సమయం అయిందనే కారణంతో భోజనం చేస్తున్నామా అనే విషయాన్ని చాలామంది పట్టించుకోరు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం..

గడియారం చూపించే సమయం కంటే శరీరం ఇచ్చే ఆకలి సంకేతాలను గమనించడం చాలా ముఖ్యం. మన శరీరానికి శక్తి అవసరమైనప్పుడు సహజంగానే ఆకలి వేస్తుంది. కానీ ఆకలిగా లేకపోయినా బలవంతంగా ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీని కారణంగా అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది.

ఆకలి సంకేతాలను గుర్తించడం ఎందుకు ముఖ్యం?

శరీరం ఆకలిగా ఉన్నప్పుడు కడుపులో ఖాళీగా అనిపించడం, శక్తి తగ్గిన భావన కలగడం, ఏకాగ్రత తగ్గడం వంటి సంకేతాలను ఇస్తుంది. ఇవి శరీరానికి ఆహారం అవసరమని సూచిస్తాయి. అయితే కడుపు నిండుగా ఉన్నప్పుడు లేదా ఇంకా జీర్ణక్రియ పూర్తికాకముందే మళ్లీ భోజనం చేస్తే జీర్ణవ్యవస్థపై భారం పెరుగుతుంది.

ఆకలిగా లేకపోతే భోజనం పూర్తిగా మానేయవచ్చా?

ఆకలిగా లేదనే కారణంతో మధ్యాహ్న భోజనం లేదా రాత్రి భోజనాన్ని పూర్తిగా మానేయడం కూడా సరైన పద్ధతి కాదు. ఎక్కువసేపు కడుపు ఖాళీగా ఉండటం వల్ల తర్వాత తీవ్రమైన ఆకలి వేయవచ్చు. దీంతో ఒకేసారి అధికంగా ఆహారం తీసుకునే ప్రమాదం ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చుతగ్గులకు దారితీసి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు.

ఇలాంటి ఆహారాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందించడమే కాకుండా జీర్ణక్రియపై అధిక భారం మోపవు.



ఆకలి లేకపోవడం ఎప్పుడు ఆందోళనకరం?

ఒకటి లేదా రెండు రోజులు ఆకలి తగ్గడం సాధారణ విషయమే. అయితే తరచుగా ఆకలి వేయకపోవడం, తినాలనే ఆసక్తి పూర్తిగా తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీర్ణ సమస్యలు, కాలేయ సంబంధిత వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల కూడా ఇలా జరగవచ్చు.

నిపుణుల సూచనలు

ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం శరీరం ఇచ్చే ఆకలి సంకేతాలను గౌరవించడం అవసరం. ఆకలిగా ఉన్నప్పుడు సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆకలి తక్కువగా ఉన్నప్పుడు తేలికపాటి ఆహారాలను ఎంచుకోవడం మంచిది. అలాగే ఆకలి లేకపోవడం ఎక్కువకాలం కొనసాగితే తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

# మృత్యుపోరాటం! ఢిల్లీ కాయిన్ డైవర్ల జీవితం

మాడు పగిలేలా ఎండ .. శరీరం మొత్తం చెమటతో తడిసిపోతుంటే, రాజ్‌వీర్ ఇంకా బనార్ ప్రాణాలకు తెగించి నదిలో నాణేలు ఏరే పనికి సిద్ధమయ్యారు. వారు దిగేది నీటిలో కాదు... కాలుష్యంతో విషంగా మారిన యమునా నదిలోకి. కుటుంబాన్ని పోషించే బాధ్యత వారిని ప్రతిరోజూ ఈ ప్రమాదకర పనిలోకి నెడుతోంది. వారితో పాటు పెంపుడు కుక్క కూడా ఆ విషపూరిత జలాల్లో ఈదుతూ కనిపిస్తుంది. ఒడ్డున ఎవరో వారి రాక కోసం ఆత్రంగా ఎదురుచూస్తుంటారు. ఆ దృశ్యం చూస్తే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. ఒకప్పుడు ఢిల్లీకి జీవనాధారంగా ఉన్న తాజ్‌మహల్ సాక్షిగా ప్రవహించే యమునా నది... ఇప్పుడు మురుగు నీటి కాలువగా మారింది. పరిశ్రమల వ్యర్థాలు, భారీ లోహాలతో విషపూరితంగా మారింది. దాన్ని నది అనడం కంటే కెమికల్ డంపింగ్ యార్డ్ అనడం కరెక్ట్. విషజలాల వల్ల రాజ్‌వీర్, బనార్ ఇద్దరూ చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్తులో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం కూడా వీరిని వెంటాడుతోంది. పాలకుల నిర్లక్ష్యం, పేదరికం యమున కాయిన్ డైవర్ల జీవితాలను నదిలోని విష రసాయనాల కంటే దారుణంగా మార్చేస్తున్నాయి. నదిలోకి దూకి అడుగున పూడుకుపోయిన నాణేలు, స్క్రాప్ మెటల్ కోసం వారు మృత్యుపోరాటం సాగిస్తున్నారు. ఆ విషపు నీటి అడుగున ఏదో ఒక అద్భుతం జరగకపోతుందా, తమ ఆకలి తీరకపోతుందా అనే ఆశతో రాజ్‌వీర్ సింగ్, బనర్ సింగ్ ప్రతిరోజూ నది లోతుల్లోకి వెళుతున్నారు. కేవలం ఒక గుటక మంచి నీరు తాగి, మళ్లీ నల్లటి నీటిలోకి దూకడానికి సిద్ధమవుతున్నారు. గత నలభై ఏళ్లుగా అదే పని చేస్తున్నానని రాజ్‌వీర్ సింగ్ తెలిపాడు. భక్తులు విసిరే నాణేల కోసం మాత్రమే కాదు నది అడుగున బురదలో కూరుకుపోయిన పాత ఇనుప ముక్కలు, ప్లాస్టిక్ సీసాలు.. గుజరీ మార్కెట్‌లో అమ్ముడుపోయే ఏ వస్తువు దొరికినా ఏరుతారు. అంత ప్రాణాంతకమైన పని చేస్తే వారికి రోజుకు సగటున లభించే కూలి కేవలం 600 రూపాయలే. యమున తల్లి లాంటిది, ఇన్నేళ్లుగా ఆమె తమకు అన్నం పెడుతోందని బనార్ సింగ్ చెప్పాడు. తన చేతులపై ఉన్న నల్లటి, గరుకైన చర్మం నదిలోని రసాయనాల వల్లే వచ్చిందని తన చేతులను చూపిస్తూ దశాబ్దాలుగా నదిలో గడపడం వల్ల తన శరీరానికి జరిగిన నష్టాన్ని బనార్ సింగ్ వివరించాడు. 40 డిగ్రీల సెల్సియస్ మండుటెండలో నిలబడి, ఆపై పారిశ్రామిక రసాయనాల కాక్‌టెయిల్‌లా మారిన నదిలోకి దూకడం వారి దారుణమైన మనుగడకు అద్దం పడుతోంది. జీవితం ఒక నిరంతర పోరాటంగా మారినప్పటికీ, కుటుంబాలను పోషించడానికి, ఆకలి తీర్చుకోవడానికి రాజ్‌వీర్, బనార్‌లకు ఈ ప్రమాదకరమైన పనే శరణ్యమైంది. ప్రాణాలు పోతాయని తెలిసినా, ఆకలి ముందు ఆ భయం ఓడిపోతోందనే నిజానికి వీరి జీవితాలే సాక్ష్యం.





# రాయలసీమలో 'పసిడి' పంట..

## స్వర్ణగిరిగా మారనున్న జొన్నగిరికి సీఎం చంద్రబాబు శ్రీకారం!

కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి ఇక దేశ గోల్డ్ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందనుంది. ఒకప్పుడు కరవుతో అల్లాడిని రాయలసీమ ప్రాంతం ఇప్పుడు బంగారం ఉత్పత్తికి కేంద్రంగా మారుతోంది. దేశంలోనే ప్రైవేట్ రంగంలో అతిపెద్ద గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు జొన్నగిరిలో ప్రారంభం కానుండగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు.కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి ఇక దేశ గోల్డ్ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందనుంది. ఒకప్పుడు కరవుతో అల్లాడిని రాయలసీమ ప్రాంతం ఇప్పుడు బంగారం ఉత్పత్తికి కేంద్రంగా మారుతోంది. దేశంలోనే ప్రైవేట్ రంగంలో అతిపెద్ద గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు జొన్నగిరిలో ప్రారంభం కానుండగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం (జూన్ 24) ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు.

జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థలు సంయుక్తంగా రూ.405 కోట్ల పెట్టుబడితో ఈ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేశాయి. ఇందుకోసం ప్రభుత్వం 1,500 ఎకరాల భూమిని కేటాయించగా, తొలి దశలో 600 ఎకరాల్లో తవ్వకాలు చేపట్టనున్నారు. ఇప్పటికే ప్రాసెసింగ్ ప్లాంట్లు సిద్ధమయ్యాయి. ట్రయల్ రన్స్ కూడా విజయవంతంగా పూర్తయ్యాయి.మొదటి ఏడాదిలో 400 కిలోల బంగారం ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, వచ్చే ఏడాది నుంచి 900 కిలోల వరకు ఉత్పత్తి పెంచనున్నారు. దశలవారీగా ప్లాంట్ సామర్థ్యాన్ని విస్తరించి ఏడాదికి 2 టన్నుల వరకు బంగారం వెలికితీయాలని ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 700 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది. బంగారం ఉత్పత్తి విలువలో 4 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో అందనుంది. తొలి ఏడాది 400 కిలోల ఉత్పత్తితో సుమారు రూ.57 కోట్ల ఆదాయం, 900 కిలోల ఉత్పత్తితో దాదాపు రూ.144 కోట్ల ఆదాయం రాష్ట్ర ఖజానాకు చేరనుందని అంచనా వేస్తున్నారు.బుధవారం ఉదయం జొన్నగిరికి చేరుకోనున్న సీఎం చంద్రబాబు, గోల్డ్ ప్రాసెసింగ్ ప్లాంట్ తొలి యూనిట్‌ను ప్రారంభించడంతో పాటు విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. దీంతో జొన్నగిరి పేరు దేశవ్యాప్తంగా మారుమోగే అవకాశం కనిపిస్తోంది.

# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |

# వ్యాపారం

## వందల్లో కాదు వేలల్లో.. 24 గంటల్లో భారీగా తగ్గిన బంగారం ధరలు.. సామాన్యులకు అదిరే గుడ్ న్యూస్..



పసిడి మార్కెట్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. గత కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకపోతున్న బంగారం ధరలకు ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయి. మంగళవారం ఒక్కరోజే రెండు సార్లు ధరలు భారీగా తగ్గాయి. ఇది సామాన్యులకు బిగ్ గుడ్ న్యూస్ అని చెప్పొచ్చు.

ధరబంగారం అంటే భారతీయులకు కేవలం ఆభరణం కాదు స్పెషల్ సెంటిమెంట్.. పండగైన, పెళ్లైనా బంగారం కొనాల్సిందే. అయితే గత కొద్ది కాలంగా బంగారం ధరలు అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. అయితే ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న పసిడి ధరలు ఇవాళ సామాన్యులకు భారీ ఊరటనిచ్చాయి.

మంగళవారం మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా భారీగా తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా ఇవాళ ఒక్కరోజే రెండుసార్లు ధరలు భారీగా పతనం కావడం విశేషం. శుభ ముహూర్తాల వేళ బంగారం ధరలు దిగిరావడంతో కొనుగోలుదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండగా, మార్కెట్ ఒడిదుడుకులతో ఇన్వెస్టర్లలో మాత్రం కొంత ఆందోళన మొదలైంది.

సోమవారం నాటి ముగింపు ధరలతో పోల్చుకుంటే, మంగళవారం ఉదయం నుంచే మార్కెట్‌లో సానుకూల మార్పులు కనిపించాయి. ఉదయం 10 గంటల సమయానికి తులం 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా రూ. 2,070 తగ్గి, రూ. 1,45,910 వద్ద ట్రేడయ్యింది. ఉదయం తగ్గిన ధరలు అక్కడితో ఆగలేదు. ఉదయంతో పోలిస్తే 24 క్యారెట్ల గోల్డ్ రేట్ మరో రూ. 1,310 పడిపోయింది. దీంతో ప్రస్తుతం మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,600 కు చేరింది.

22, 18 క్యారెట్ల ధరలు ఇలా

మరోవైపు ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర కూడా భారీగా దిగొచ్చింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై తాజాగా రూ.1,200 తగ్గడంతో, ప్రస్తుతం దీని ధర రూ. 1,32,550 గా నమోదైంది. ఇదే ధర మంగళవారం ఉదయం రూ.1,33,750గా ఉంది. ఇక 18 క్యారెట్ల తులం బంగారం రూ.1,08,450 గా ఉంది. ఈ ధర ఉదయం రూ.1,09,440 గా ఉంది.

వెండి కూడా భారీగా డౌన్

బంగారం దారిలోనే వెండి కూడా పరుగులు ఆపింది. కొనుగోలుదారులకు భారీ ఉపశమనం కలిగిస్తూ కేజీ వెండిపై ఏకంగా రూ.5,000 మేర ధర దిగొచ్చింది. దీంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం కేజీ వెండి ధర రూ.2,45,000 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

పెళ్ళిళ్ల సీజన్ నడుస్తున్న వేళ, తులం బంగారంపై ఒక్కరోజే ఈ స్థాయిలో భారీగా ధరలు తగ్గడం పసిడి ప్రియులకు పెద్ద ఊరట అనే చెప్పాలి. మరికొద్ది రోజులు ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సామాన్యులకు అదిరిపోయే గుడ్‌న్యూస్.. త్వరలో భారీగా తగ్గనున్న పెట్రోల్ డీజిల్ ధరలు?




అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందంలో అంతర్జాతీ మార్కెట్‌లో కొత్త మార్పులు కనిపిస్తున్నాయి. హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా పుంజుకుంటోంది. ఈ మార్పుతో రాబోయే రెండేళ్లలో ఇంధన ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, ఈ ధరల తగ్గింపు మన దేశంలో వెంటనే అమలు అవుతుందా? రాబోయే రోజుల్లో దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎలా ఉండబోతున్నాయో చూద్దాం.

ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం యావత్ ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసింది. చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడడంతో ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరి, ఇంధన, వాణిజ్య సంక్షోభం తలెత్తేలా కనిపించింది. కానీ తాజాగా అమెరికా- ఇరాన్ మధ్య జరిగిన శాంతి ఒప్పందంతో చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి77.39 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతుంటే.. డబ్ల్యూటీఐ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వి73.57 వద్ద ట్రేడ్ అవుతోంది.

అయితే ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో, ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు అవసరానికి మించి పెరిగిపోతాయని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో ప్రపంచ చమురు సరఫరా, డిమాండ్ కంటే చాలా వేగంగా పెరుగుతుందని, తద్వారా 2027 నాటికి చమురు మిగులు ఏర్పడుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూూ) పేర్కొంది. పశ్చిమ ఆసియాలో జరిగిన యుద్ధం కారణంగా రోజుకు 14 మిలియన్ బ్యారెళ్ల (ఎజూఎ) చమురు ఉత్పత్తి నిలిచిపోయిందని ×జూూ అంచనా వేసింది.

క్రిస్టల్ ఎనర్జీ గ్లోబల్ అడ్వైజర్ క్రిస్టాఫ్ రూహ్లా అభిప్రాయం ప్రకారం.. 2027 నాటికి ప్రపంచ సరఫరా, డిమాండ్ కంటే రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 60 డాలర్ల కంటే కిందకు పడిపోయే అవకాశం ఉంది. దీని ప్రభావంతో భారత్‌లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని గేట్‌వే హౌస్‌లో ఎనర్జీ, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కనెక్టివిటీ సీనియర్ ఫెలో అమిత్ భండారీ తెలిపారు. అయితే ఈ తగ్గదల అనేది తక్షణమే ఉండకోవచ్చని.. దానికి దాదాపు 5-6 నెలల సమయం పడుతుందన్నారు.

# క్రీడలు

## పాండ్యా కోసం రంగంలోకి ఆ టీమ్ ఓనర్.. ముంబై ఇండియన్స్‌తో బేరసారాలు షురూ




హార్దిక్ పాండ్యా ఐపీఎల్ ట్రేడ్‌పై సంచలన వార్తలు వినిపిస్తున్నాయి. ముంబై ఇండియన్స్‌ను వీడి కేకేఆర్ లేదా రాజస్థాన్ రాయల్స్‌లో చేరే అవకాశం ఉంది. కేకేఆర్ యాజమాన్యం ముంబై ఇండియన్స్‌తో ఇప్పటికే చర్చలు జరిపింది. కేకేఆర్ పాండ్యాను శాశ్వత కెప్టెన్ గా చూస్తోంది.ఐపీఎల్‌లో సంచలనాత్మక ట్రేడ్ డీల్‌కు రంగం సిద్ధమవుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. హార్థిక్ పాండ్యా వచ్చే సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్‌ను వీడే అవకాశాలు ఉన్నాయని, అతడిని దక్కించుకునేందుకు కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య పోటీ నెలకొన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. తాజాగా సమాచారం ప్రకారం.. కేకేఆర్ యాజమాన్యం, ముంబై ఇండియన్స్ మేనేజ్మెంట్ మధ్య ఇప్పటికే పలు దఫాల చర్చలు జరిగాయని తెలుస్తోంది. ముంబై ఇండియన్స్‌కు రెండోసారి చేరిన తర్వాత పాండ్యా ప్రయాణం ఆశించిన స్థాయిలో సాగలేదు. అతని నాయకత్వంలో జట్టు ఒకసారి మాత్రమే ప్లే-ఆఫ్స్‌కు చేరుకోగలిగింది. 2026 సీజన్‌లోనూ ముంబై నిరాశాజనక ప్రదర్శన చేయడంతో పాండ్యా భవిష్యత్తుపై ఊహాగానాలు మరింత పెరిగాయి.

కేకేఆర్ ప్రస్తుతం శాశ్వత కెప్టెన్ కోసం వెతుకుతోంది. అందుకే పాండ్యాను జట్టులోకి తీసుకురాగలిగితే కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇటీవల నియమితుడైన అజింక్యా రహానె తాత్కాలిక ఎంపిక మాత్రమేనని, భవిష్యత్తు కోసం కేకేఆర్ పాండ్యాపై దృష్టి పెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇక రాజస్థాన్ రాయల్స్ కూడా ఈ రేసులో ఉన్నట్లు సమాచారం. పాండ్యాకు బదులుగా యశస్వి జైస్వాల్‌ను ముంబై ఇండియన్స్ కోరుతోందనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ చర్చలు ఎంతవరకు ముందుకు వెళ్లాయన్నది స్పష్టత లేదు. అయితే హార్థిక్ పాండ్యా కోసం కేకేఆర్ ఓనర్ షారుఖ్ ఖాన్ కూడా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్ ట్రేడ్ నిబంధనల ప్రకారం ఆటగాడు నేరుగా మరో ఫ్రాంచైజీతో చర్చలు జరపలేడు. ముందుగా ఫ్రాంచైజీల మధ్య ఒప్పందం కుదరాలి. అనంతరం ఆటగాడి సమ్మతి తప్పనిసరి. ఆటగాడు అంగీకరించకపోతే ట్రేడ్ అమలు కావడం సాధ్యం కాదు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. ఒకవేళ హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్‌ను వీడితే, రాజస్థాన్ కంటే కేకేఆర్‌నే అతనికి మరింత అనుకూల గమ్యస్థానంగా క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## టీ20ల్లో టీమిండియా సరికొత్త శకం.. ఐర్లాండ్ పోరులో ఆ ఇద్దరు యువకులు అరంగేట్రం..!




భారత క్రికెట్‌లో భవిష్యత్తు తరాన్ని సిద్ధం చేసే క్రమంలో ఐర్లాండ్ సిరీస్ అత్యంత కీలకంగా మారింది. వైభవ్ సూర్యవంశీ విస్ఫోటక బ్యాటింగ్, ప్రిన్స్ యాదవ్ పదునైన బౌలింగ్ విదేశీ పిచ్‌లపై ఎలా పనిచేస్తాయనేది చూడాలి. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ యువ రక్తాన్ని నమ్ముకుని సిరీస్ బోణీ కొట్టాలని చూస్తుండగా, అభిమానులు మాత్రం ఈ ఇద్దరి అరంగేట్రం కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

0 ప్రపంచకప్ చారిత్రాత్మక విజయం తర్వాత భారత క్రికెట్ జట్టు మళ్లీ పొట్టి ఫార్మాట్‌లోకి అడుగుపెట్టబోతోంది. కొత్త సారథి శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో యువ భారతం ఐర్లాండ్ పర్యటనకు సిద్ధమైంది. జూన్ 26 నుంచి బెల్‌ఫాస్ట్‌లో ప్రారంభం కానున్న తొలి టీ20 మ్యాచ్‌లో ఐపీఎల్ 2026 సెన్సేషన్స్ వైభవ్ సూర్యవంశీ, ప్రిన్స్ యాదవ్‌లు అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయడానికి సర్వం సిద్ధమైంది.

సరికొత్త బాధ్యతలు.. యువ భారతం సరికొత్త లక్ష్యాలు..

భారత దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటిన కుర్రాళ్లతో టీమిండియా ఇప్పుడు సరికొత్తగా రూపాంతరం చెందింది. మొన్నటివరకు సూర్యకుమార్ యాదవ్ చేతిలో ఉన్న టీ20 సారథ్య బాధ్యతలు ఇప్పుడు శ్రేయస్ అయ్యర్ భుజాలపైకి వచ్చాయి. అంతేకాదు, వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్ స్థానంలో తెలుగు తేజం తిలక్ వర్మకు బాధ్యతలు అప్పగించడం విశేషం. కొత్త కెప్టెన్, కొత్త డిప్యూటీల ఆధ్వర్యంలో విదేశీ గడ్డపై ఐర్లాండ్‌తో తలపడేందుకు భారత్ సిద్ధమవుతోంది. బెల్‌ఫాస్ట్ వేదికగా జూన్ 26న జరగబోయే తొలి మ్యాచ్‌లో తుది జట్టు ఎలా ఉండబోతోందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో అదరగొట్టిన ఇద్దరు యువ కిరణాలు ఈ మ్యాచ్‌తో బ్లూ జెర్సీ ధరించడం దాదాపు ఖాయమైంది.

15 ఏళ్ల వయసు.. సిక్సర్ల విధ్వంసం.. ఎవరీ వైభవ్ సూర్యవంశీ?

భారత క్రికెట్ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించేందుకు 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ముంగిట నిలిచాడు. అత్యంత పిన్న వయసులోనే జాతీయ జట్టుకు ఎంపికైన ఘనత సాధించిన ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్, ఇప్పుడు భారత్ తరపున బరిలోకి దిగబోయే అత్యంత యువ ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కనున్నాడు. వైభవ్ బ్యాటింగ్ శైలి చూస్తే సీనియర్ బ్యాటర్లు సైతం ఆశ్చర్యపోవాల్సిందే. మైదానంలోకి దిగాడంటే చాలు బౌలర్ ఎవరనేది చూడకుండా బంతిని బాదడమే లక్ష్యంగా పెట్టుకుంటాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ చిన్నోడు సృష్టించిన సునామీ అంతా ఇంతా కాదు. కేవలం 16 మ్యాచ్‌ల్లోనే ఏకంగా 237.30 స్ట్రైక్ రేట్‌తో 776 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్‌ను కైవసం చేసుకున్నాడు. ఆ సీజన్‌లో అతని బ్యాట్ నుంచి 63 ఫోర్లు, ఏకంగా 72 సిక్సర్లు జాలువారాయి. ఈ అద్భుతమైన ఫామ్ నేపథ్యంలో ఐర్లాండ్‌తో జరిగే తొలి మ్యాచ్‌లోనే ఓపెనర్‌గా వైభవ్ విధ్వంసం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

డెత్ ఓవర్ల స్పెషలిస్ట్.. లక్నో ఎక్స్‌ప్రెస్ ప్రిన్స్ యాదవ్..

వైభవ్‌తో పాటు తొలి మ్యాచ్‌లోనే క్యాప్ అందుకోనున్న మరో అస్త్రం ప్రిన్స్ యాదవ్. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్, ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున నిలకడైన ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. లక్నో తరపున 14 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాడు.

ప్రిన్స్ యాదవ్ ప్రత్యేకత ఏమిటంటే.. మ్యాచ్‌లో ఏ ఓవర్లలోనైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా బౌలింగ్ చేయగలడు. పవర్‌ప్లేలో స్వింగ్‌తో ఇబ్బంది పెట్టడమే కాకుండా, డెత్ ఓవర్లలో ఖచ్చితమైన యార్కర్లు, బౌన్సర్లు, స్లోయర్ వన్లతో బ్యాటర్లను బోల్తా కొట్టించడంలో ఇతను దిట్ట. ఆఫ్ఘనిస్తాన్ వన్డే సిరీస్‌కు ఎంపికైనప్పటికీ తుది జట్టులో అవకాశం రాలేదు, కానీ ఐర్లాండ్ పర్యటనలో మాత్రం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఇతనికి తుది జట్టులో చోటు కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది.

# కనక వర్షం కురిపిస్తున్న నాటుకోళ్ల బిజినెస్!

నాటు కోడి మాంసం కొరతను తీర్చడానికి ఆదిలాబాద్ మహిళా సంఘాలు అద్భుత వ్యాపారం మొదలుపెట్టాయి. 20 కోడి పిల్లలతో ప్రారంభించి, మూడు నెలల్లో 300 కోళ్లకు పెంచి, ఒక్కో కోడిని రూ.600కు పైగా అమ్ముతూ లాభాలు గడిస్తున్నారు. ఇది గ్రామీణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ, సంప్రదాయ నాటు కోడి పెంపకాన్ని పునరుద్ధరిస్తోంది.నాన్ వెజ్ ప్రియులకు నాటు కోడీ అంటే ఓ ఎమోషన్. సండే వచ్చిదంటే నాన్ వెజ్ ఉండాల్సిందే. అందులోను నాటుకోడి అయితే ఇక సందడి డబుల్ అయినట్టు. నాటుకోడి పులుసు.. ఆ పేరు వినగానే చాలా మంది నోళ్లలో నీళ్లూరుతాయి. వైట్ రైస్‌తో తిన్నా, రాగి సంకటితో లాగించినా, బిర్యానీలో నంజుకున్నా ఆ రుచి వేరే లెవెల్. కానీ బాయిలర్ కోళ్లు దొరికినంత ఈజీగా నాటు కోడి మాంసం దొరకడం లేదు. ప్రతిరోజు కాకపోయిన వారంలో ఒక్క రోజైనా.. కనీసం పండుగ పూట అయినా నాటుకోడిని తిందామంటే నిరాశనే ఎదురవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోను నాటు కోళ్ల పెంపకం చాలా వరకునిలిచిపోయింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆ జిల్లా మహిళా సమక్య సభ్యులు నాటుకోళ్ల వ్యాపారంలోకి ధైర్యంగా అడుగు పెట్టారు. కేవలం 20 కోడి పిల్లలతో వ్యాపారాన్ని మొదలు పెట్టి కేవలం మూడు నెలల వ్యవదిలో మూడు వందల కోళ్లకు చేర్చారు. ఒక్కో కోడిని 600 కు పైగా అమ్ముతూ మంచి లాభాలు పొందుతున్నారు.ఆదివారం వస్తే చికెన్ ముక్కలేనిదే ముద్ద దిగదు. అందుకు తగ్గట్టుగానే వీధికో చికెన్ షాపు దర్శనమిస్తుంది. మార్కెట్‌లోనూ అందుకోసం పలు బ్రాండ్లు ఉన్నాయి. అల్లుడొచ్చినప్పుడో, పండుగ సమయాల్లోనో ప్రత్యేకంగా తీసుకొచ్చే నాటుకోడి ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. అలాంటి నాణ్యమైన మాంసాన్నే బ్రాయిలర్ చికెన్‌లా ప్రతి గ్రామంలోను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నాటు కోళ్ల పెంపకాన్ని ప్రొత్సహిస్తోంది.ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో 473 పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 557 గ్రామ సమైక్య సంఘాలు, 11,294 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వీటిలో 1,24,643 మంది సభ్యులు ఉన్నారు. సంఘాల్లోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేలా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. వాటి ద్వారా అధిక ఆదాయం పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 2,370 యూనిట్లు పంపిణీ లక్ష్యంగా సెర్ప్ నిర్దేశించారు. ఇప్పటివరకు 1450 యూనిట్లు పంపిణీ
వ్యాక్సినేషన్ చేసిన 50 కోడి పిల్లలను ఒక యూనిట్‌గా చేర్చారు. ఒక కోడి పిల్ల ధర రూ.110 గా నిర్ణయించారు. వీటికి వ్యాక్సినేషన్ చేసి అందించడంతో బాగా పెరుగుతున్నాయి. మూడు నెలల పాటు పెంచితే నాలుగింతలకు పైగా ఆదాయం పొందుతున్నారు. బయట మార్కెట్ లో కిలో ధర రూ.600కు పైగా లభిస్తోంది.



# ఆకాశానికి చిల్లు పడిందా? వచ్చే మూడు రోజులు ఇళ్లలోనే ఉండండి!

గత కొన్ని వారాలుగా ఎండ తీవ్రతతో, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలుగు ప్రజలకు వాతావరణ శాఖ ఎట్టకేలకు ఒక చల్లని కబురు అందించింది. భానుడి భగభగలకు ఎప్పుడు వర్షం పడుతుందా అని ఆకాశం వైపు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన రైతులకు, సామాన్య ప్రజలకు ఉపశమనం లభించింది. గత కొన్ని రోజులుగా మందకొడిగా సాగిన నైరుతి రుతుపవనాల్లో ఎట్టకేలకు కదలిక వచ్చింది! అవును, సోమవారం నాడు తెలంగాణ పరిధిలో ఇవి వేగంగా ముందుకు కదిలాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రమంతటా ఇవి పూర్తిగా విస్తరించేందుకు అత్యంత అనుకూల వాతావరణం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ఈనెల 8వ తేదీనే నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించినప్పటికీ.. వాతావరణంలో చోటుచేసుకున్న కొన్ని అనూహ్య మార్పుల కారణంగా వాటి గమనం ఒక్కసారిగా మందగించింది. కానీ తాజాగా, రాయలసీమ, తమిళనాడు మీదుగా తెలంగాణ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు ఒక బలమైన ద్రోణి కొనసాగుతుండటంతో రుతుపవనాలు మళ్లీ పుంజుకున్నాయి. దీని ప్రభావం ఎలా ఉండబోతోంది? ఏయే జిల్లాలకు ముప్పు పొంచి ఉంది? హైదరాబాద్ పరిస్థితి ఏంటి? అలాగే ప్రపంచంలోనే అత్యంత భయంకరమైన వేడి ప్రదేశాలు ఏవి? అనేది తెలుసుకుందాం. ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నేటి నుంచి మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. కేవలం వర్షం మాత్రమే కాదు.. వానతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో భయంకరమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. వాతావరణశాఖ అంచనా ప్రకారం మంగళవారం జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి. ఈ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయి. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం నాటికి వర్షాల తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు దంచికొట్టనున్నాయి. గురువారం నాటికి వర్షాల తీవ్రత పరాకాష్టకు చేరనుంది. వాతావరణ శాఖ ఇప్పటికే పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. నిజామాబాద్ జిల్లా మినహా తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు పూర్తిగా విస్తరించాయి. దీని ప్రభావంతో జూన్ 28 వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. జూన్ 25, 26 తేదీల్లో హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ సహా దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో వానలు దంచికొట్టనున్నాయి. అయితే ప్రకృతి కరుణిస్తే ఎంత బాగుంటుందో.. కోపిస్తే అంతకంటే ఘోరంగా ఉంటుంది. దీనికి నిదర్శనమే నిర్మల్ జిల్లాలో సోమవారం నాడు చోటుచేసుకున్న భీకర దృశ్యాలు. నిర్మల్ జిల్లా పరిధిలోని కడెం, దస్తురాబాద్, పెంబి మండలాల్లో సోమవారం నాడు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. గాలి వేగానికి జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఒక రైస్ మిల్ భవనం ఈ గాలివాన ధాటికి తట్టుకోలేక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదు కానీ, అక్కడ ఉన్నవారంతా భయాందోళనలకు గురయ్యారు. మరోవైపు, నిర్మల్ -- మంచిర్యాల ప్రధాన రహదారిపై పలుచోట్ల వందల సంవత్సరాల నాటి భారీ వృక్షాలు నేలకొరగడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాహనాలు ఎక్కడికక్కడ కిలోమీటర్ల మేర స్తంభించిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కడెం మండల కేంద్రంలోని ధర్మాజీపేట్ గ్రామ సమీపంలో ఒక పెద్ద చెట్టు హైటెన్షన్ కరెంట్ తీగలపై పడటంతో ఇరువైపులా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ఊహించని ప్రమాదంలో ఒక అత్యవసర అంబులెన్స్ కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. లోపల ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగి ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్నాయి. పరిస్థితిని గమనించిన స్థానిక గ్రామస్థులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, జెసిబీ సహాయంతో రోడ్డుపై పడిన భారీ వృక్షాలను, కొమ్మలను తొలగించి అంబులెన్స్ వెళ్ళడానికి దారి సుగమం చేశారు. గ్రామస్థుల సమయస్ఫూర్తికి అక్కడి ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ఇక భాగ్యనగరం విషయానికి వస్తే.. సోమవారం రాత్రి హైదరాబాద్ పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. షా అలీ బండ, చార్మినార్, మదీనా, దబీర్‌పురా, బహదూర్‌పురా, కాలా పత్తర్ తదితర వీధులు వర్షపు నీటితో తడిసి ముద్దయ్యాయి. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. కాగా జీహెచ్ఎంసీ పరిధిలో కురిసిన వర్షాల్లో శేర్లింగంపల్లి సర్కిల్ పరిధిలోనే అత్యధిక వర్షపాతం నమోదైంది. ఐటీ కారిడార్‌తో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన వర్షపాతం వివరాలు చూస్తే షాక్ అవ్వాల్సిందే! చందానగర్ 128.0 ఎఎ రికార్డు స్థాయి వర్షం పడింది. బీహెచ్ఈఎల్ రామచంద్రపురంలో 121.5 ఎఎ, లింగంపల్లి 119.8 ఎఎ, మియాపూర్114.0 ఎఎ, రాజేంద్రనగర్ 111.8 ఎఎ, గచ్చిబౌలి ఐటీ హబ్‌లో 103.5 ఎఎ వర్షం, హఫీజ్‌పేట్ ఒ సెంట్రల్ యూనివర్సిటీ 85.5 ఎఎ వర్షం కురిసింది. వంద మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో డ్రైనేజీలు పొంగిపొర్లి ఐటీ ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే, ఈ భారీ వర్షం కారణంగా నగరంలో ఒక్కసారిగా చల్లటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. మరోవైపు ప్రకృతిని ప్రసన్నం చేసుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొన్ని శతాబ్దాల నాటి సాంప్రదాయాలను పాటిస్తూనే ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుతూ గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో 'కప్పతల్లి కావడి' ఊరేగింపు నిర్వహించారు. గ్రామాల్లోని మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కప్పలకు ప్రత్యేక పూజలు చేస్తూ వీధుల్లో ఊరేగారు. ఈ వినూత్న వింత సాంప్రదాయ వేడుకను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. మన పూర్వీకుల నమ్మకాలు, ఆచారాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చెప్పడానికి ఈ వేడుక ఒక నిదర్శనం. ఇక తెలంగాణ మాత్రమే కాదు, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌ను కూడా వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. తెలంగాణ నుంచి మన్నార్ వరకు ద్రోణి విస్తరించడంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఉత్తరాంధ్రతో పాటు మరో 11 జిల్లాల్లో వానలు పడే సూచనలు ఉన్నాయి. కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. రాయలసీమ పరిధిలోని కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి ప్రాంతాల్లో కూడా చల్లని జల్లులు కురుస్తాయని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దాదాపు గంటపాటు ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. మధ్యాహ్నమంతా తీవ్ర ఎండ తాపానికి ఉక్కిరిబిక్కిరైన ప్రజలు, సాయంత్రానికి ఒక్కసారిగా మేఘాలు చల్లబడి వర్షం కురవడంతో హమ్మయ్యా అంటూ సేద తీరారు. ఈ నెల 23 నుంచి 26 వరకు ఉత్తర కోస్తా, కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి. ఉరుములు, పిడుగులతో కూడిన మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున, వాతావరణం అనుకూలించని సమయంలో ప్రజలు ఎవరూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద లేదా భారీ హోర్డింగ్ కింద నిలబడవద్దని అధికారులు అత్యవసర హెచ్చరిక జారీ చేశారు. ఇప్పటి వరకు మనం తెలుగు రాష్ట్రాల్లో వర్షాల గురించి మాట్లాడుకున్నాం కదా.. కానీ, ప్రపంచంలోని అనేక దేశాలలో ఎండలు ఇంకా రికార్డులను బద్దలు కొడుతూనే ఉన్నాయి. అంతేకాదు కొన్ని ప్రాంతాల్లోనైతే.. ఒక్క 10 నిమిషాలు ఎండలో ఉంటే చాలు ప్రాణాలు గాల్లో కలవాల్సిందే. అలాంటి చోట్లలో మొట్టమొదటి స్థానం ఆఫ్రికాలోని సహారా ఎడారి. ఇక్కడ గరిష్ట ఉష్ణోగ్రత 58 డిగ్రీలంటే నమ్మాల్సిందే. అంతేకాదు.. ఇక్కడి భూ ఉపరితల ఉష్ణోగ్రత ఏకంగా 76 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇక అమెరికాలోని కాలిఫోర్నియాలోని 'డెత్ వ్యాలీ' ప్రపంచంలోనే అత్యంత రెండవ వేడి ప్రదేశంగా ఉంది. పేరుకు తగ్గట్టే ఇక్కడి ఎండల్లో తిరిగితే డెత్ కన్ఫార్మ్. ఇక..చైనాలోని తక్లమకాన్ ఎడారి ఉత్తర ప్రాంతంలోని ఫ్లేమింగ్ పర్వతాల్లోనూ ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలంటే నమ్మాల్సిందే. వాయువ్య లిబియాలోని జాఫ్రా జిల్లాలోని 'అల్ అజీజియా' అనే చిన్న పట్టణంలోనూ 58 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చివరగా..అమెరికా నుండి ఉత్తర మెక్సికో వరకు విస్తరించి ఉన్న సోనోరన్ ఎడారి ప్రాణాంతకమైన ఎండకు ప్రసిద్ధి చెందింది. ఎటు చూసినా ముళ్లతో కూడిన 'కాక్టస్' మొక్కలతో నిండి కనిపించే ఈ ఎడారిలో సగటు ఉష్ణోగ్రత 46.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుంది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.